RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 187 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | శనివారం, జనవరి 17 , 2026 | పేజీలు : 8 వెల : రూ.4/-
MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 187 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Saturday, January, 17 , 2026 | PAGES : 8 RS : 4 /-



## ట్రంప్ వార్నింగ్‌తో..
# వెనక్కి తగ్గిన ఇరాన్

### 800 మంది ఉరిశిక్షలపై స్టే!

**- మానవ హక్కుల ఉల్లంఘనపై అమెరికా తీవ్ర హెచ్చరిక**
**- దిగివచ్చిన టెహ్రాన్ పాలకులు**
**- ఆర్థిక సంక్షోభంపై నిరసనలు తెలుపుతున్న ఆందోళనకారులకు భారీ ఊరట**

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక పశ్చిమాసియాలో పెను మార్పుకు కారణమైంది. ఇరాన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తిన 800 మంది నిరసనకారులకు అమలు చేయాల్సిన మరణశిక్షలను ఆ దేశ ప్రభుత్వం చివరి నిమిషంలో నిలిపివేసింది. ట్రంప్ ప్రభుత్వం నుంచి వచ్చిన తీవ్ర ఒత్తిడి, సైనిక చర్యకు సైతం వెనకాడబోమన్న సంకేతాలే ఇరాన్ వెనక్కి తగ్గడానికి ప్రధాన కారణమని వైట్‌హౌస్ వర్గాలు స్పష్టం చేశాయి.




## తెలంగాణలో తొలిసారిగా హాట్ ఎయిర్ బెలూన్
# ఫెస్టివల్

### పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభించిన మంత్రి జూపల్లి

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**తెలంగాణలో తొలిసారిగా హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ వేదికగా శుక్రవారం నుంచిమూడు రోజుల పాటు ఈ షోజరుగనుంది. తెలంగాణ పర్యాటక, సంస్కృతి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారా వు ఈ హాట్ ఎయిర్ బెలూన్ షోను ప్రారంభించారు. ముందస్తుగా టికెట్లు బుక్ చేసుకున్న 300 మంది సందర్శకులకు హాట్ ఎయిర్ బెలూన్లలో రైడ్‌కు అనుమతి ఇవ్వనున్నారు. అలాగే సాధారణ ప్రేక్షకులకు నైట్ గ్లో షో ఓపెన్‌గా ఉండనుంది. హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ టికెట్‌ను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసుకునే అవకాశం ఉంది. వయస్సు, రైడ్ రకాన్ని బట్టి ధరలు రూ. 500 నుంచి రూ. 1500 వరకు ఉండనున్నాయి. పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సందర్భంగా జనవరి 13 నుంచి 15 వరకు ఇంటర్నేషనల్ కైట్ / స్వీట్స్ ఫెస్టివల్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. పెద్ద సంఖ్యలో సందర్శకులు కైట్ ఫెస్టివల్‌లో పాలుపంచుకు న్నారు.

న్యూఢిల్లీ, జనవరి16 : బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీం కోర్టులో విచారణ వాయిదా పడింది. రెండు వారాల తరువాత ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేపట్టిన పక్రియపై అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. అయితే నాలుగు వారాల సమయం కావాల ని స్పీకర్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ న్యాయస్థానాన్ని కోరారు. ఈ కేసులో పురోగతిని పరిశీలించి అవసరమైతే మరో రెండు వారాల గడువు పెంచుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. శుక్రవారం ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌ల ధర్మాసనం ముందు ఈ కేసు విచారణకు వచ్చింది. బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలలో ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని.. మిగతా ముగ్గురు ఎమ్మెల్యేలపై నిర్ణయానికి కొంత సమయం కావాలని స్పీకర్ తరఫు న్యాయవాది కోరారు. స్పీకర్‌కు కంటి శస్త్ర చికిత్స జరగడంతో ఆస్పత్రిలో ఉన్నారని, కొత్త అసెంబ్లీ సెక్రటరీ జనరల్ వచ్చినందున పక్రియ ఆలస్యమైందని న్యాయవాది అభిషేక్..




## ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం
## స్పీకర్‌కు మరో రెండు వారాల
# గడువు

### విచారణ సందర్భంగా సుప్రీం వెల్లడి



## సుప్రీం కోర్టులో యశ్వంత్ వర్మకు
# చుక్కెదురు

న్యూఢిల్లీ : నగదు కుంభకోణం కేసులో జస్టిస్ యశ్వంత్ వర్మకు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. తనపై వచ్చిన అవినీతి ఆరోపణలను దర్యాప్తు చేస్తున్న పార్లమెంటరీ ప్యానెల్ చట్టబద్ధతను సవాల్ చేస్తూ వేసిన పిటిషన్‌ను తాజాగా న్యాయస్థానం కొట్టేసింది. క్యాష్‌ఎట్ హోం కుంభకోణంలో ఆయనపై అభిశంసన ప్రక్రియ కొనసాగుతోంది. తాజాగా పిటిషన్ కొట్టేయడంతోఅభిశంసన ప్రక్రియకు మార్గం సుగమంఅయినట్లు కనిపిస్తోంది. జస్టిస్ యశ్వంత్ వర్మ విజ్ఞప్తిపై జనవరి 8న నిర్ణయాన్ని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఎస్.సి. శర్మలతో కూడినధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా ధర్మాసనం పిటిషన్ కొట్టేసింది. దీంతోజస్టిస్ వర్మ..పార్లమెంటరీ ప్యానెల్ ముందు హాజరు కావాల్సి ఉంటుంది. విచారణ తర్వాత వర్మపై అభిశంసన వేటు పడే అవకాశం ఉంటుంది.



## బిజెపి అధ్యక్ష ఎన్నికకు రంగం
# సిద్ధం

### 19న నామినేషన్.. 20 ఎన్నికల ప్రక్రియ

న్యూఢిల్లీ, జనవరి16 : భారతీయ జనతా పార్టీకి మరికొన్ని రోజుల్లో కొత్త సారథి రానున్నారు. పార్టీ నూతన అధ్యక్షుడి కోసం ఎన్నిక తేదీని భాజపా శుక్రవారం ప్రకటించింది. ఈ పదవికి జనవరి 19న నామినేషన్లు దాఖలు కానున్నట్లు తెలిపింది. ఆ మరుసటి రోజు జనవరి 20న కొత్త అధ్యక్షుడి పేరునుప్రకటించనున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు భాజపా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.లక్ష్మణ్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదలచేశారు. 19వ తేదీ మధ్యాహ్నం 2-4 గంటల మధ్య అభ్యర్థులు తమ నామినేషన్లను సమర్పించ వచ్చని లక్ష్మణ్ తెలిపారు.ఆతర్వాత నామినేషన్ల పరిశీలన చేపడతా మన్నారు. అదేరోజుసాయంత్రం 5-6 గంటల మధ్య నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.



## ఓడిపోయిన, పడిపోయిన వాళ్ల గురించి
# ఇక పట్టించుకోను

**నిర్మల్,తెలంగాణ దిశ :** నిర్మల్ జిల్లాలో పలు అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. 'ఆదిలాబాద్ జిల్లా అంటే నాకు ప్రత్యేకమైన అభిమానం. ఈ జిల్లాకు ఘనమైన పోరాట చరిత్ర ఉంది. ఉమ్మడి రాష్ట్ర పాలకులతో పాటు గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోనూ ఆదిలాబాద్ జిల్లా అన్యాయానికి గురైంది. బీఆర్ఎస్ నేతలు పట్టించుకుని ఉంటే చనాకా-కొరాటా ప్రాజెక్టు ఎప్పుడో పూర్తయ్యేది. తాము పక్కా ప్రణాళికతో జిల్లా అభివృద్ధికి ముందుకు వెళ్తున్నాము. ఉమ్మడి ఆదిలాబాద్‌కు యూనివర్సిటీ ఇచ్చే బాధ్యత నాది. ఎవరూ అడ్డుపడకుండా పార్టీలకు అతీతంగా సహకరించండి. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను కూడా నిర్మల్ జిల్లాలో ఏర్పాటు చేస్తాం. స్టేడియం, కొత్త కలెక్టరేట్‌తో పాటు ఇక్కడి నేతలు కోరినవన్నీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. పాలమూరు జిల్లాతో సమానంగా ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేస్తాం. అసెంబ్లీలో ఆదిలాబాద్ నేతలతో పత్యేకంగా సమావేశం జరిపి..



**- బీఆర్ఎస్ నిర్వాకం వల్లే ఈ పరిస్థితి**
**- పనిచేసే వారిని మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నుకోండి - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**- పర్యటనను అడ్డుకుంటామని ప్రకటించిన బీఆర్ఎస్ నేత జోగు రామన్న**
**- ముందస్తు చర్యగా జోగు రామన్నను గృహ నిర్బంధం చేసిన పోలీసులు**
**- ఆయన ఇంటి వద్ద భారీగా పోలీసు బలగాల మోహరింపు**
**- సాగునీటి ప్రాజెక్టుల ప్రారంభంతో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం**



## రేవంత్ ఆదిలాబాద్ పర్యటన..
## మాజీ మంత్రి జోగు రామన్న
# గృహ నిర్బంధం

**ఆదిలాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. సీఎం పర్యటనను అడ్డుకుంటామని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నేత, మాజీ మంత్రి జోగు రామన్న ప్రకటించడంతో పోలీసు లు అప్రమత్తమయ్యారు.ముందస్తు చర్యగా ఆయనను గృహ నిర్బంధం చేశారు.జోగు రామన్న నివాసం వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించారు. రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుండటంతో కాంగ్రెస్ పార్టీ ప్రచార వ్యూహాలకు పదునుపెడుతోంది.



## ఏపీ, తెలంగాణ జల వివాదాలపై
# కమిటీ

### ఈ నెల 30వ తేదీన తొలి

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** ఏపీ, తెలంగాణ రాష్ట్రా ల మధ్య జల వివాదాల పరిష్కారానికి ఏర్పాటైన కమిటీ తొలి సమావేశం తేదీ ఖరారైంది. ఈ నెల 30వ తేదీన ఢిల్లీలోని సేవా భవన్‌లో మధ్యాహ్నం 30 గంటలకు ఈ భేటీ జరగనుంది. ఈ మేరకు ప్రాజెక్టు అప్రైజల్ ఆర్గనై జేషన్ (పీఏవో), సీడబ్ల్యూసీ సమావేశ నోటీసును జారీ చేసింది.పోలవరం - నల్లమల సాగర్ ప్రాజెక్టు సహా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జల నిర్వహణకు సంబంధించిన ప్రధాన సమస్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు నుంచి అవసరమైన సమాచారాన్ని సేకరించనున్నారు. అవస రమైతే నిపుణులు, సీనియర్ ఇంజినీర్లను కమిటీకి సహాయకు లుగా నియమిం చడం, ఇతరత్రా అంశాల పైఈసమావేశంలో చర్చించనున్నారు.

# ఆర్టీసీ డిపోలో 'అరైవ్ అలైవ్ క్యాంపైన్ 2026' అవగాహన సదస్సు




**కుషాయిగూడ, జనవరి 16 (తెలంగాణ దిశ):** రోడ్డు ప్రమాదాలను నివారించడంతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడానికి ప్రభుత్వం అరైవ్ అలైవ్ క్యాంపైన్--2026 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని డీసీపీ కె.మనోహర్ అన్నారు.
శుక్రవారం కుషాయిగూడ ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ సిబ్బందికి కుషాయిగూడ పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చిన్న నిర్లక్ష్యంకూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు. డ్రైవింగ్ సమయ ంలో ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఏసీపీ వై. వెంకట్ రెడ్డి, కుషాయిగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ వేణుగోపాల్, కుషాయిగూడ సీఐ భాస్కర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ రామలక్ష్మణ రాజు, సబ్ ఇన్స్పెక్టర్లు ఎన్. వెంకన్న, సిహెచ్. సాయిలు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులు, ప్రమాద బాధితులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి, వారి అనుభవాలను ఇతరులతో పంచుకునేలా చేయడం ద్వారా సదస్సుకు భావోద్వేగ పూరితను తీసుకొచ్చారు. వారి మాటలు అందరిలోనూ జాగ్రత్తగా ఉండాలనే భావనను మరింత బల పరిచాయి. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సిబ్బంది, రోడ్ సేఫ్టీ సిబ్బంది, ఆర్టీసీ యూనియన్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోడ్డు భద్రత ప్రమాణాలను విధిగా పాటించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..






**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి -16, (తెలంగాణ దిశ) :** రోడ్డు ప్రమాదాల నివారణలో తెలంగాణ ప్రభుత్వం పది రోజుల పాటు నిర్వహించే అరైవ్ అలైవ్ క్యాంపైన్--2026లో భాగంగా రెండవ రోజు శుక్రవారం మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రోడ్డు భద్రత ప్రమాణాలను విధిగా పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆకాంక్షించారు.
జిల్లా డిఆర్వో, ఏసిపి,ట్రాఫిక్ ఎస్ఐ లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వాహనం కలిగియున్న ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు, ఫిట్నెస్ పర్మిట్, పొల్యుషన్ చెక్, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపి వెంకట రెడ్డి మాట్లాడుతూ పౌరుల పరివర్తన, పౌర సమాజ అవగాహన రోడ్డు భద్రతలో కీలకమని అన్నారు. భారతదేశంలో కేవలం 2025 సంవత్సరంలో ఐదు లక్షల పైన రోడ్డు ప్రమాదాలు జరిగాయని, అందులో 2 లక్షల వరకు మరణాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధిచిన సందేహాలను ఉద్యోగులకు నివృత్తి పరిచారు మరియు "రహదారి భద్రత ప్రతిజ్ఞ" ను ఉద్యోగులచే చేయించారు. అలాగే, షామీర్ పేట్ సిఐ శ్రీనాథ్ మాట్లాడుతూ మనం చేసే చిన్న చిన్న నిర్లక్ష్యాలు హెల్మెట్ స్ట్రాప్ ఫిక్స్ చేసుకోకపోవడం, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం వలన మన కుటుంబాలకి తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తాయని అన్నారు.
సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంక్, డ్రైవ్, రాంగ్ లేన్ డ్రైవింగ్ చేయడం వల్ల జరిగే నష్టాలను వివరించారు. ట్రాఫిక్ ఎస్ఐ నవీన్ రెడ్డి మాట్లాడుతూ స్పీడ్ మరియు సేఫ్టీ ప్రమాణాలు అందరూ తెల్సుకొని మన చుట్టూ ఉన్న అందరికీ తెలియచెప్పడం ప్రభుత్వ ఉద్యోగులుగా మన బాద్యత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తిపన్ను వసూళ్లకు అవుట్ సోర్సింగ్ సిబ్బందిని ఉపయోగించవద్దు..

## - ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా



ఉప్పల్, జనవరి 16, (తెలంగాణ దిశ) : ఆస్తిపన్ను వసూళ్లలో అవుట్ సోర్సింగ్ సిబ్బందిని ఉపయోగించవద్దని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),జిహెచ్ఎంసి ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికాగుప్తా ఆదేశాలు జారీ చేశారు. జోనల్ పరిధిలోని అనేక సర్కిల్లో అవుట్ సోర్సింగ్ సిబ్బందితో ఆస్తిపన్నువసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఆస్తిపన్ను వసూళ్ల విషయంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని ఆదేశాలు జారీ చేశారు. రెగ్యులర్ వార్డు అధికారులు, బిల్లు కలెక్టర్లు మాత్రమే ఆస్తిపన్ను చేయాలని సూచిం చారు.ఆదాయ సేకరణ కోసంఔట్ సోర్సింగ్ సిబ్బ ందిని నిమగ్నం చేయడానికి అనధికారిక, తాత్కాలిక, మౌఖిక లేదా వ్రాతపూర్వక అనుమతులను పరిగణించేది లేదన్నా రు. ప్రస్తుతం నిమగ్నమై ఉన్న అవుట్ సోర్సింగ్ బిల్ కలెక్టర్లు పబ్లిక్ హెల్త్ సంబంధిత కార్యకలాపాలకు ఉపయోగించుకోవాలని సూచించారు. జోనల్ పరిధిలోని డిప్యూటీ కమిషనర్లు అందరూ ఈ ఆదేశాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. లేనిపక్షంలో డిప్యూటీ కమిషనర్లు బాధ్యత వహించవలసి వస్తుందని పేర్కొన్నారు.

# స్వచ్ఛ భారత్ యాత్రలో భాగంగా చక్రాలపై సుస్థిర అభివృద్ధి స్విచ్కో





**మేడ్చల్జిల్లా ప్రతినిధి, జనవరి 16, (తెలంగాణ దిశ) :** స్విచ్కో ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఈనెల 11జనవరి నుండి 15 ఫిబ్రవరి వరకు స్వచ్ఛ భారత్ యాత్రలో భాగంగా వికేంద్రీ కృత, వ్యర్థాల ప్రక్రియకు సంబంధించిన సంచార వాహన పని తీరును మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియతో కలిసి పరిశీలించారు. ప్లాస్టిక్ బాటిల్స్ కుదింపునకు బెయిలింగ్ యంత్రం, సానిటరీ పాడ్స్ ఇన్సినరేటర్, బయో కవర్స్ కంపోస్టింగ్ మొదలగు సృజనాత్మక ప్రక్రియలను కలిగియున్న ఈ సంచార వాహన ప్రత్యేకతలను వివరణాత్మకంగా స్విచ్కో టీం వారు జిల్లా అధికారులకు, కలెక్టరేట్ సిబ్బందికి అవగాహన కల్పించారు. అలాగే ఉద్యోగులచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ స్వచ్ఛ భారత్ యాత్రలో భాగంగా ప్రతి రోజు 40 కిలోమీటర్లు నడిచి ప్లాస్టిక్ వ్యర్థాలను స్విచ్కో టీం వారు సేకరిస్తారని, 12వ అంతర్జాతీయ ప్లాస్టిక్ ఎగ్జిబిషన్ కాన్ఫరెన్స్ కన్వెన్షన్ ప్లాస్ట ఇండియా 2026 లో ఈ సంచార వాహనాన్ని ప్రదర్శనకు అందుబాటులో ఉంచుతామని స్విచ్కో టీం వారు తెలిపారు.

# తమిళనాడులో రూ.1000 కోట్ల పైగా సైబర్ మోసాలు




ఢిల్లీ:తమిళనాడులో 2025 సంవత్సరంలో ఇప్పటివరకు రూ.1,100 కోట్ల నష్టం వాటిల్లిన సైబర్ మోసాలకు సంబంధించి లక్షకు పైగా ఫిర్యాదులు నమోదయ్యాయని నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్సీఆర్పి) తెలిపింది. సైబర్ నేరస్థులు ఫిషింగ్ ఇమెయిల్లు, నకిలీ వెబ్సైట్లు లేదా హానికరమైన అటాచ్మెంట్లు వంటి మోసపూరిత వ్యూహాలను ఉపయోగించి ప్రజలను మోసం చేశారు. భారీ రాబడి వస్తుందని నమ్మబలికి నకిలీ ఆన్లైన్ లింక్లను క్లిక్ చేయించి భారీ స్కాములకు పాల్పడ్డారు. అందిన అనేక ఫిర్యాదులలో పెట్టుబడి స్కామ్లు, డిజిటల్ అరెస్ట్ స్కామ్లు ఉన్నాయి. 2024లో ఎన్సీఆర్పి పోర్టల్లో 1,27,041 ఫిర్యాదులు నమోదయ్యాయి. అందులో 13,287 పెట్టుబడి స్కామ్లు కాగా, 4,439 డిజిటల్ అరెస్ట్ స్కామ్లుగా నివేదించబడ్డాయి. రూ. 1,673 కోట్లు నష్టపోయారని, అందులో రూ. 772 కోట్లు స్తంభింపజేసి, రూ. 84 కోట్లు బాధితులకు తిరిగి ఇచ్చామని సైబర్ క్రైమ్ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సందీప్ మిట్టల్ తెలిపారు. ఈ సంవత్సరం జూలై వరకు రూ.1,010 కోట్ల నష్టం జరిగినట్లు నివేదించబడింది. అందులో రూ.314 కోట్లు స్తంభింపజేయబడ్డాయి. అవసరమైన కోర్టు ఆదేశాలు పొందిన తర్వాత రూ.62.4కోట్లు బాధితులకు తిరిగి ఇవ్వబడ్డాయి. తమిళనాడు సైబర్క్రైమ్ వింగ్ ప్రయత్నాల కారణంగా, మద్రాస్ హైకోర్టు అన్ని జ్యుడీషియల్ మేజిస్ట్రేట్లకు సర్క్యులర్ జారీ చేసిందని, స్తంభింపచేసినడబ్బును బాధితులకు తిరిగి ఇవ్వడానికి ఎఫ్ఐఆర్ లు నమోదు చేయమని పట్టుబట్టవద్దని ఆదేశిస్తూ మిట్టల్ చెప్పారు.

# రోడ్డు భద్రతతో ప్రమాదాల నివారణ

## కీసర ఆర్డీవో రాజేష్ కుమార్



**కీసర, జనవరి 16, (తెలంగాణ దిశ) :** రోడ్డు భద్రతతో ప్రమాదాలను నివారించ వచ్చునని కీసర రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేష్ కుమార్ అన్నారు. శుక్రవారం కీసర పోలీసుల ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ప్రతిష్ఠాత్మక చేపట్టిన అరైవ్ అలైవ్ క్యాంపైన్--2026 అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. డీజీపీ మార్గ దర్శకత్వంలో రాష్ట్ర స్థాయి రోడ్డు భద్రతా కార్యక్రమాలలో భాగంగా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసులు, ట్రాఫిక్ అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో కీసర పోలీస్ స్టేషన్ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి కీసర పోలీస్ స్టేషన్, తహసిల్దార్ కార్యాలయం, ఎస్ఆర్ఓ కీసర కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కీసర మండల తహసీల్దార్ పి. యాదగిరి రెడ్డి, కీసర సర్కిల్ మున్సిపల్ కమిషనర్ వసంత, కీసర ఎస్ఆర్ఓ ఉమాదేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ క్యాంపైన్ రోడ్డు భద్రతా కార్యక్రమం తరఫున పాల్గొన్న ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ప్రజలతో రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తామని,హెల్మెట్, సీట్బెల్ట్ తప్పనిసరిగా ధరిస్తామని, మద్యం సేవించి వాహనం నడపమని, అధిక వేగాన్ని నివారించి ట్రాఫిక్ నియమాలను గౌరవిస్తామని, పాదచారులు, ఇతర రోడ్డు వినియోగదారుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ బాధ్యతతో వాహనం నడుపుతామని, మా ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడుతూ ప్రతి ప్రయాణాన్ని సురక్షితంగా పూర్తి చేస్తామని, సజీవంగా గమ్యస్థానానికి చేరుకోవాలి అరైవ్ అలైవ్ క్యాంపైన్ అనే సంకల్పంతో ముందుకు సాగుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని కీసర సిఐ అర్వపల్లి ఆంజనేయులు, సబ్ ఇన్ స్పెక్టర్ హరిప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ జోజీ సిబ్బంది పాల్గొన్నారు.

# 'తిరిగి వెళ్లిపోండి'.. బ్రిటన్లో భారతీయుల భవిష్యత్తు ప్రశ్నార్థకం..!



యుకె : విదేశాల్లో, ముఖ్యంగా అమెరికా, బ్రిటన్ వంటి దేశాల్లో, భారతీయులు వీసా దరఖాస్తుల ఆలస్యం, వీసా తిరస్కరణ, వీసా రద్దు, వీసా ఫార్మాలిటీల కోసం స్వదేశానికి తిరిగి వెళ్ళాల్సిన అవసరం వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా, అమెరికాలో నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాల కోసం థర్డ్ కంట్రీ వీసా ఆప్షన్ రద్దు కావడంతో, వీసా ఇంటర్వ్యూల కోసం భారతీయులు స్వదేశానికి తిరిగి వెళ్లాల్సి వస్తోంది, ఇది వీసా ఆలస్యాలకు దారితీస్తోంది. విద్యార్థులు వీసాలు రద్దు అయినప్పుడు బహిష్కరణకు గురి కావడం లేదా చదువును కొనసాగించలేకపోవడం వంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.
బ్రిటన్ లో తిరిగి వెళ్లనివారిపై ఉక్కుపాదం: బ్రిటన్లో నివసిస్తున్న వేలాది మంది భారతీయుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతోంది. వీసా గడువు ముగిసినప్పటికీ తమ దేశాలకు తిరిగి వెళ్లని వారిని వెనక్కి తీసుకునే విషయంలో సహకరించని దేశాలపై ఉక్కుపాదం మోపాలని యుకె ప్రభుత్వం నిర్ణయించింది. ఈ జాబి తాలో భారత్, పాకిస్థాన్, నైజీరియాలు ఉండటంతో, ఆయా దేశాల పౌరులకు వీసాలు జారీ చేయడంలో కఠిన ఆంక్షలు విధించనున్నట్లు బ్రిటన్కు కాబోయే హెూం సెక్రటరీ (లేబర్ పార్టీ షాడో హెూం సెక్రటరీ) యెవెట్ కూపర్ ఉద్ఘాటించి గట్టిగా హెచ్చరించారు. వీసా విధానమే బేరసారాల అస్త్రంగా: అక్రమ వలసదారులను నియంత్రించడంలో భాగంగా బ్రిటన్ ప్రభుత్వం 'రిటర్న్స్' ఒప్పందా లను (తిరిగి పంపించే ఒప్పందాలు) కఠినంగా అమలు చేయాలని భావిస్తోంది. ఈ ఒప్పందాల ప్రకారం వీసా గడువు ముగిసినా లేదా చట్టవిరుద్ధంగా దేశంలోకి ప్రవేశించిన తమ పౌరులను ఆయా దేశాలు తిరిగి వెనక్కి తీసుకోవాలి. అయితే, ఈ ప్రక్రియలో కొన్ని దేశాలు సహకరించడం లేదని బ్రిటన్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో వీసా విధానాన్ని ఒక 'బేరసారాల అస్త్రంగా' వాడుకోవాలని కొత్త ప్రభుత్వం ఆలోచిస్తోంది.
ఆలస్యం చేస్తే : ఒకవేళ భారత్ వంటి దేశాలు తమ పౌరులను వెనక్కి తీసుకోవడంలో ఆలస్యం చేస్తే ముందుగా వీసా దరఖాస్తు రుసుములను భారీగా పెంచాలని, వీసా దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేయాలని, చివరి అస్త్రంగా ఆ దేశ పౌరులకు తాత్కాలికంగా లేదా పూర్తిగా వీసాలను నిలిపివేయాలని బ్రిటన్ ఆలోచిస్తోంది. అత్యధికులు భారతీయులే: బ్రిటన్ హెూం ఆఫీస్ గణాంకాల ప్రకారం . వీసా గడువు ముగిసినా బ్రిటన్ దేశంలోనే ఉండిపోయినవారిలో భారతీయులే అత్యధిక సంఖ్యలో ఉన్నారు. 2020 నాటికే దాదాపు 20,706 మంది భారతీయులు ఈ జాబితాలో ఉన్నట్లు అంచనా. గత ఏడాది భారత్ సుమారు 7,400 మందిని వెనక్కి తీసుకున్నప్పటికీ, పాస్పోర్టులు లేనివారిని గుర్తించి, వారికి అత్యవసర ప్రయాణ పత్రాలు జారీ చేయడంలో భారత ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోందని యూకే అధికారులు ఆరోపిస్తున్నారు.

# జివిపి పాయింట్లలలో రంగోలి ముగ్గులు







కుషాయిగూడ, జనవరి 16, (తెలంగాణ దిశ): స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా చెత్త ఎక్కువగా పడే వాసవి శివానగర్ లోని జివిపి పాయింట్ల వద్ద శుక్రవారం జిహెచ్ఎంసి సిబ్బంది రంగోలి ముగ్గులు, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీహరి, ఎస్ డబ్ల్యూఎం డిఈరవి, సానిటరీ సూపర్ వైజర్ సుదర్శన్ జవాన్లు రామకృష్ణ, శ్రీనివాస్, రాజన్, ఎస్ఎఫ్ఏలు కె. లక్ష్మి, అశ్విన్,
ప్రసాద్, సంజీవ, అంజలి, కోటేశ్వరి, వరలక్ష్మి కాలనీవాసులు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## రివ్యూ మాఫియా!?

కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి.. కొన్ని నెలల పాటు కష్టపడిన సినిమాకు.. ఎవరో ఎక్కడో కూర్చొని.. దానికి నెగటివ్ లేబుల్ అంటించేసి.. ఇంటర్నెట్, వెబ్ సైట్లు, సోషల్ మీడియా ద్వారా స్ప్రెడ్ చేసి.. సినిమాని కిల్ చేస్తున్నారనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయ్. కే-ర్యాంప్ మూవీ ప్రొడ్యూసర్ రాజేశ్ దండా.. తన కే-ర్యాంప్ మూవీపై.. ఓ వర్గం ఫేక్ ప్రచారం చేస్తోందని.. ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ వెబ్‌సైట్‌ని ఉద్దేశించి.. స్టేజీ మీదే ఆగ్రహంతో ఊగిపోయారు. సినిమాని తొక్కాలని చూస్తున్నారని.. ఇలాంటోళ్లని నడిరోడ్డు మీద ఉరి తీయాలని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మిత్రమండలి మూవీ నిర్మాత బన్నీవాసు. ఇటీవలే.. మిత్రమండలి మూవీ ఈవెంట్‌లో నిర్మాత బన్నీ వాసు చేసిన కామెంట్స్ కూడా వైరల్ అయ్యాయి. తనని తొక్కాలని చూస్తున్నారని.. వాళ్లెవరూ తన వెంట్రుక కూడా పీకలేరని వార్నింగ్ ఇచ్చారు. ఒక సినిమాని తొక్కేస్తే.. ఇంకో సినిమా ఆడుతుందనే భ్రమలు పనికిరావన్నారు. నాగవంశీ వెబ్ సైట్లు, సోషల్ మీడియా రివ్యూలపై రియాక్ట్. ఆ మధ్య ప్రొడ్యూసర్ నాగవంశీ కూడా ఈ వెబ్ సైట్లు, సోషల్ మీడియా రివ్యూలపై రియాక్ట్ అయ్యారు. ఈ రివ్యూలే.. సినిమా సక్సెస్, ఫెయిల్యూర్‌ని డిసైడ్ చేస్తున్నాయన్నారు. చివరికి.. బుక్ మై షో యాప్‌లో లైకులకు కూడా డబ్బులిస్తున్నామన్నారు. యూట్యూబ్‌లో ట్రైలర్లకు వ్యూస్ పెంచుతున్నామన్నారు. కొందరు రివ్యూయర్లని ఉద్దేశిస్తూ.. తన సినిమాకు ప్రమోషన్ చేయొద్దని, రివ్యూలు రాయొద్దని కోరారు. అప్పట్లో.. నాగవంశీ వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయ్. సినిమాకు పాజిటివ్ రివ్యూ చెప్పేందుకు డబ్బులు డిమాండ్. ఈ మధ్యకాలంలోనే.. ఓ యూట్యూబ్ రివ్యూయర్.. తమ సినిమాకు పాజిటివ్ రివ్యూ చెప్పేందుకు డబ్బులు డిమాండ్ చేశాడని.. వర్జిన్ బాయ్స్ మూవీ ప్రొడ్యూసర్ రాజా దారపునేని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ప్రేక్షకులు ఇలాంటి రివ్యూలు నమ్మి మోసపోవద్దని సూచించారు. అప్పట్లో.. ఈ వ్యవహారం కూడా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇలా.. ఈ ఏడాదిలో.. ఈ రివ్యూల టాపిక్.. ఫిల్మ్ ఇండస్ట్రీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా.. చిన్న సినిమాలు, కాస్త ఎక్కువ బడ్జెట్‌తో తీసిన సినిమాల విషయంలోనే ఇలా జరుగుతోంది. సినిమా రిలీజైన మొదటి రోజే వచ్చే రివ్యూలు, సోషల్ మీడియా, యూట్యూబర్లు, వెబ్ సైట్ రివ్యూలు.. ఆడియెన్స్‌ని బాగా ప్రభావితం చేస్తున్నాయనే ఆందోళన నిర్మాతలు వ్యక్తం చేస్తున్నారు. మంచి రివ్యూలు వస్తే.. మౌత్ టాక్ త్వరగా వ్యాపించి.. సినిమా కలెక్షన్స్ పెరిగే అవకాశం ఉంది. ఇదే సమయంలో.. నెగటివ్ రివ్యూలు వస్తే.. దాని ఎఫెక్ట్ భారీగా ఉంటుందని నిర్మాతలు చెబుతున్నారు. అది.. కలెక్షన్లను భారీగా దెబ్బతీసి, సినిమా ఫ్లాప్ అయి.. తామెంతో నష్టపోతున్నామని చెబుతున్నారు నిర్మాతలు. దీనిని అదునుగా చేసుకొని.. ఇండస్ట్రీలోనే కొందరు తమ సినిమాలను తొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని.. చిన్న నిర్మాతలు బహిరంగంగానే వేదికలపై తమ ఆక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారు. దాంతో.. ఈ వ్యవహారం ఇప్పుడు టాక్ ఆఫ్ ది టాలీవుడ్‌గా మారిపోయింది. ముఖ్యంగా కొన్ని వెబ్‌సైట్‌లు, యూట్యూబ్ ఛానెళ్లు.. సినిమాకు అనుకూలమైన రేటింగ్, రివ్యూ ఇచ్చేందుకు.. నిర్మాతల దగ్గర డబ్బులు డిమాండ్ చేస్తున్నారని.. బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. డిమాండ్ చేసినంత ఇవ్వకపోతే.. కావాలనే నెగటివ్ రివ్యూలు ఇస్తున్నారని తమ ఆక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారు. ఇంకొందరు రివ్యూయర్లు.. సినిమా చూడకుండానే, పబ్లిసిటీ కోసం అతి చేసి.. తప్పుడు సమాచారం, అనవసరమైన విమర్శలతో రివ్యూలు ఇస్తున్నారని.. ఇది ఫిల్మ్ ఇండస్ట్రీకి ఎంతో నష్టం కలిగిస్తోందని.. నిర్మాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని వెబ్ సైట్లు.. కేవలం చిన్న సినిమాలపైనే దృష్టి పెట్టి, పెద్ద సినిమాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని.. దీని వల్ల తమకెంతో అన్యాయం జరుగుతోందని వాపోతున్నారు. డబ్బు కోసం పాజిటివ్ రివ్యూలు ఇచ్చేందుకు, ఇవ్వకపోతే.. నెగటివ్ రివ్యూలతో సినిమా వసూళ్లను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్న వారిని.. రివ్యూ మాఫియాగా చెబుతున్నారు. బెదిరించి.. తమను బ్లాక్‌మెయిల్ చేసిన వారిపై కొందరు నిర్మాతలు పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. ఏదేమైనా.. కొత్తగా రిలీజయ్యే సినిమా చూడాలా? వద్దా? అనే ఊగిసలాడే ఓ వర్గం ప్రేక్షకులపై మాత్రం.. ఈ రివ్యూల ఇంపాక్ట్ గట్టిగానే ఉందనేది మాత్రం వాస్తవం. అందువల్లే.. తాము నష్టపోతున్నామని చిన్న నిర్మాతలు ఇంత ఆవేదన వ్యక్తం చేస్తున్నారనే వాదన బలంగా వినిపిస్తోంది.ఓ సినిమా హిట్ అవ్వాలన్నా.. ఫట్ అవ్వాలన్నా.. దానిని డిసైడ్ చేసేది.. పబ్లిక్ టాకే. అయితే.. ఇప్పుడు రివ్యూలు కూడా సినిమా ఫ్యూచర్‌ని డిసైడ్ చేస్తుండటమే ఇండస్ట్రీపై ఎఫెక్ట్ పడుతుందోనే చర్చ జరుగుతోంది. వెబ్‌సైట్స్, మీమ్స్, ట్రోల్స్, హ్యాష్ ట్యాగ్స్.. ఇలా ప్రతీది.. సినిమా రిజల్ట్‌పై ఎంతో కొంత ఇంపాక్ట్ చూపుతున్నాయ్. వాస్తవానికి.. ఒకప్పటితో పోలిస్తే.. ఆరేడు ఏళ్ల నుంచే.. ఈ రివ్యూ ట్రెండ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. గతంలో.. సినిమా రివ్యూలు అంటే.. జస్ట్ ఓవర్సీస్ మార్కెట్ వరకే పరిమితమయ్యేవి. కానీ.. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో.. మూవీ రివ్యూలు, వెబ్‌సైట్లు, ట్రోలింగ్స్, మీమ్స్.. ఇలా అన్నీ ఓ మాఫియాలా క్రియేట్ చేయబడ్డాయి. కొత్తగా వచ్చిన సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబ్ రివ్యూయర్లు, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్స్, మీమ్ పేజీలు.. ఇలా అంతా బ్లాక్ మెయిల్ చేసేదాకా వచ్చాయ్ పరిస్థితులు. వీళ్లలో.. కొందరిపై.. ఒకరిద్దరు నిర్మాతలు పోలీసు కేసులు కూడా పెట్టారు. అయోమయానికి గురిచేస్తున్న పీఆర్ టీమ్‌లు. నిజం చెప్పాలంటే.. ఇండస్ట్రీలో పక్క సినిమాలను తొక్కేసేందుకు ప్రయత్నిస్తున్నారనే అపవాదు ఎప్పటి నుంచో వినిపిస్తోంది. ప్రతివారం 4 నుంచి 6 సినిమాలు రిలీజవుతుంటాయ్. కొందరు ప్రొడ్యూసర్లు, హీరోలు.. తమ సొంత డిజిటల్ పీఆర్ సిస్టమ్‌తో.. ట్రైలర్లకు నెగటివ్ కామెంట్లు, డిస్ లైక్స్ లో రేటింగ్స్, బుక్ మై షో యాప్‌లో లైక్స్, రేటింగ్స్, ట్విట్టర్ హ్యాండిల్స్ ద్వారా నెగటివ్ క్యాంపెయిన్, పెయిడ్ హ్యాష్ ట్యాగ్స్ ట్రెండింగ్ లాంటివాటన్నింటికి.. డబ్బులిచ్చి మరీ పక్క సినిమాని తొక్కడం.. ఈ మధ్యకాలంలో ఇండస్ట్రీలో కామన్ అయిపోయిందనే చర్చ జరుగుతోంది. ఇంతేకాదు.. కొందరైతే ఫేక్ కలెక్షన్ పోస్టర్లు కూడా వేసి.. హీరో ఫ్యాన్స్‌ని, ప్రొడ్యూసర్లని, మూవీ టీమ్‌ని.. అయోమయానికి గురిచేస్తున్నారు. ఇదంతా.. కొన్ని పీఆర్ టీమ్‌లు ఆడుతున్న గేమే ఇదంతా అనే టాక్ వినిపిస్తోంది. కావాలనే.. ఇదంతా చేయిస్తున్నారని ప్రొడ్యూసర్లు అంటున్నారు. తమ సినిమాతో పాటు ఒకేవారం రిలీజయ్యే సినిమాని.. రేసులో లేకుండా చేసేందుకు.. అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు. ఓ వెబ్‌సైట్‌లో.. సినిమా యాడ్ డిస్ ప్లే కావాలంటే.. 60 వేలు అని, సినిమా ప్రమోషన్ ఆర్టికల్ రాస్తే 20 వేలు అని, ప్రీమియర్ షోలకు వెళ్లి.. స్పెషల్ రివ్యూ రాస్తే.. లక్ష దాకా సమర్పించుకోవాలని చెబుతున్నారు నిర్మాతలు. సోషల్ మీడియాలో సినిమా రివ్యూ పోస్ట్ చేసేందుకు కూడా 25 వేలు తీసుకుంటున్నారట. ఫస్ట్ హాఫ్ రివ్యూకు 20 వేలు, సెకండాఫ్ రివ్యూ కాస్త ఆలస్యంగా ఇచ్చేందుకు 30 వేలు ఇస్తున్నారట. ఇవన్నీ కాకుండా.. ఆ వెబ్‌సైట్ యాజమాన్యానికి.. సినిమా నిర్మాత లక్ష రూపాయల కవర్ పంపించాల్సిన పరిస్థితి ఉందంటున్నారు. అయితే.. ప్రొడ్యూసర్లు కూడా ఈ ట్రెండ్‌ని ఎంకరేజ్ చేస్తున్నారు. రివ్యూలు చెప్పేవాళ్లు, రాసేవాళ్లు డిమాండ్ చేసినంత డబ్బులు ఇస్తున్నారు. మూడు రోజుల వరకు రివ్యూలు రాకుండా చూడాలనే ఆలోచన. ప్రతి ప్రొడ్యూసర్ తన సినిమా జనాల్లోకి వెళ్లాలనే ఉద్దేశంతో.. సొంతంగా ఎంతైనా ఖర్చు పెట్టేందుకు వెనుకాడటం లేదు. దీనిని అదునుగా చేసుకొని.. ప్రమోషన్ల పేరిట.. పీఆర్ టీమ్‌లు కూడా విచ్చలవిడిగా ఖర్చు పెట్టిస్తున్నాయనే చర్చ ఉంది. నిర్మాతలు కూడా ఈ విషయంలో ఏమీ ఆలోచించడం లేదు. సొంతంగా నిర్ణయం తీసుకొని.. లక్షలు ఖర్చు పెడుతున్నారు. కానీ.. రిజల్ట్ చూశాక దెబ్బ గట్టిగా పడుతోంది. దాంతో.. ఇబ్బందులు పడుతున్నారు. అయితే.. ఇండస్ట్రీలోని నిర్మాతలంతా.. ఒకే తాటి మీదకు వచ్చి.. ఓ నిర్ణయం తీసుకుంటే.. రివ్యూయర్లను కట్టడి చేయొచ్చంటున్నారు. గతంలో.. 3 రోజుల వరకు రివ్యూలు రాకుండా చూడాలని.. ఫిల్మ్ ఛాంబర్ నిర్ణయించినప్పటికీ.. అది ఇప్పటికీ అమల్లోకి రాలేదు. దాంతో.. కోట్లు ఖర్చు పెట్టి.. ఏళ్లు కష్టపడి ఓ సినిమా తీస్తే.. 3 గంటల సినిమా చూసి.. 3 నిమిషాల్లో రివ్యూ రాసేసి.. సినిమాను చంపేస్తున్నారనే వాదన వినిపిస్తోంది.

# పీడీఎస్ బియ్యం కనిపెట్టేలా మొబైల్ టెస్టింగ్ కిట్స్




**కాకినాడ,తెలంగాణ దిశ :**పీడీఎస్ బియ్యం మాఫియా అనగానే కాకినాడ పేరు ఠక్కున గుర్తుకు వస్తుంది.. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై అంతటిస్థాయి వివాదం కాకినాడ చుట్టూ ముసురుకుంది.. రాష్ట్రవ్యాప్తంగా అక్రమ పద్ధతిలో సేకరించిన పేదల బియ్యాన్ని చివరకు కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు తరలించి అక్రమ సొమ్మును ఆర్జిస్తున్నారన్న ఆరోపణలపై ఎన్నికలకు ముందు నుంచి పెద్ద దుమారమే రేగింది.. ఈనేపథ్యంలోనే ఎన్నికలకు ముందు అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పీడీఎస్ బియ్యం మాఫియా అంతుచూస్తామని కూడా వాగ్ధానాలు చేశారు... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే ఆదిశగా చర్యలు ప్రారంభించారు.. కూటమి ప్రభుత్వం వచ్చాక డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కళ్యాణ్ కాకినాడ పర్యటకు వచ్చి నేరుగా పోర్టుకు వెళ్లారు.. అక్కడ అక్రమంగా ఎగుమతి అవుతున్న పీడీఎస్ బియ్యం ను టన్నుల కొద్దీ గుర్తించి సీజ్ చేయించారు.. ఆతరువాత ఏపీ సివిల్ సప్లై మినిస్టర్ నాదెండ్ల మనోహర్ కూడా మరో రెండు సార్లు కాకినాడ పోర్టులో విస్తృతంగా తనిఖీలుచేసి టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యం సీజ్ చేయించారు.. కానీ చాలా వరకు అవి పీడీఎస్ బియ్యం అని నిరూపించలేని పరస్థితి తెలెత్తింది.. ఇదిలా ఉంటే కాకినాడ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెక్ పోస్టులకు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా ను అడ్డుకునేందుకు ప్రత్యేక విధివిధానాలు రూపొందించినప్పటికీ అవికూడా అనుకున్న స్థాయిలో ఫలితాలు ఇవ్వలేకపోయాయి..

కానీ యధారాజా తథా ప్రజా అన్న చందంగా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా అనే నియంత్రణ కాలేని పరిస్థితి కనిపిస్తోంది..గత ప్రభుత్వం హయాంలో విచ్చలవిడిగా జరిగిన రేషన్ బియ్యం అక్రమ రవాణా కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా నియంత్రణ కాలేని పరిస్తితి కనిపిస్తోంది.. రేషన్ మాఫియాలో చాలా మంది పెద్దల హస్తం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి.. ముఖ్యంగా తీర ప్రాంతాల్లో రేషన్ మాఫియా రెచ్చిపోతుందని, దీనికి అడ్డుకట్ట వేయాలంటే చాలా ఇబ్బందులు తప్పడం లేదని అధికారులు సైతం చేతులెత్తేసిన పరిస్తితి కనిపించింది.. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇలాంటి రేషన్ మాఫియాని కట్టడి చేసేందుకు మంచి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకున్నట్లయ్యింది.. రేషన్ బియ్యం పట్టుకున్నా, అవి అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం అని అనుమానాలున్నా పీడీఎస్ బియ్యం అని రూఢీ చేయడానికి టెస్ట్ చేయడానికి ల్యాబ్ కి పంపి వారం రోజులు వెయిట్ చేయాల్సి వచ్చేది. తాజాగా ప్రభుత్వం ఒక మొబైల్ కిట్‌ను రూపకల్పన చేయించి పంపిణీకు సిద్ధం చేసింది. మొబైల్ కిట్ లో ఉండే కెమికల్ బాటిల్స్ రేషన్ బియ్యం లో వేసినప్పుడు పోషక విలువల కోసం రేషన్ బియ్యంలో కలుపుతున్న ఫోర్టిఫైడ్ రైస్ ఎరుపు రంగులోకి మారతాయి.

వెంటనే అది అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం అని అర్థం క్లియర్‌కట్‌గా అర్థం అవుతుంది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 700 కిట్లు, 33 మంది అదనపు సిబ్బందిని విశాఖపట్నం లో 3 చెక్ పోస్ట్ ల దగ్గర నియమించారు. అలాగే కాకినాడ లో కూడా సుమారు 700 కిట్లు అదనపు సిబ్బందిని నియమించినట్లు తెలుస్తోంది.. దీంతో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను చాలా సులభంగా గుర్తించి కట్టడి చేయడానికి వీలుంటుందని అధికారులు చెబుతున్నారు. పీడీఎస్ బియ్యంలో పోషక విలువలు పెంచేవిధంగా ఫుడ్‌కార్పోరే షన్ ఆఫ్ ఇండియా రేషన్ బియ్యంలో ఫోర్టిఫైడ్ బియ్యం కలపడం ప్రారంభించింది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు రక్తహీనత, పోషకాహార లోపం సమస్యలను తగ్గించేందుకు ఈ ప్రక్రియను ప్రారంభించింది. వీటివల్ల ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ12 లాంటిముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయి..

ఈ ఫోర్టిఫైడ్ బియ్యాన్ని ప్రతీ క్వింటాల్ సాధారణ బియ్యానికి ఒక కిలో ఫోర్టిఫైడ్ రైస్ కర్నల్స్ కలుపుతున్నారు. 100 కిలోల బియ్యం లోఅంటే ఒక శాతం వంతు ఫోర్టిఫైడ్ బియ్యం ఉంటుంది.. ఇప్పుడు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా విషయంలో పట్టించేందుకు ఈ ఫోర్టిఫైడ్ రైస్ ఉపయోగ పడుతున్నాయి..

# ప్రపంచానికే ఆదర్శం

సర్వమానవ సంక్షేమమే లక్ష్యంగా సాగిపోతున్న కేరళ జనాభా సవాళ్లను ఎదుర్కోవడంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలవడం ముదావహం. దేశమంటే మట్టికాదోరు.. దేశమంటే మనుషులోరు అన్న మహాకవి గురజాడ మాటలను ఆచరణలో పెట్టేందుకు మార్క్సిస్టు యోధుడు ఇఎంఎస్ నంబూద్రిపాద్ మొదలు.. అచ్యుతానందన్, పినరయి విజయన్ వరకూ లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్) ప్రభుత్వాలు సాగించిన కృషి నేడు కేరళ మోడల్‌గా ప్రశంసలందుకుంటోంది. ప్రపంచంలోనే అత్యధిక జనాభాతో.. అందునా యువత అత్యధికంగా ఉండటం దేశ అభివృద్ధికి తోడ్పడేదే! ఈ అవకాశాన్ని మానవ సంక్షేమానికి, దేశ సౌభాగ్యానికి ఎలా వినియోగించవచ్చో కేరళ నిరూపిస్తోంది.అత్యధిక జనాభా కంటే విద్య, వైద్య నైపుణ్యాలున్న యువతే ఆస్తి అని చాటిచెప్పింది. ప్రపంచంలోనే అతి తక్కువ శిశు మరణాలు నమోదులో అత్యంత అభివృద్ధి చెందిన అమెరికాను అధిగమించడం కేరళ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. శాంపుల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (ఎస్‌ఆర్‌ఎస్) నివేదిక ప్రకారం మనదేశంలో ప్రతి వెయ్యి శిశు జననాలకు శిశు మరణాల రేటు (ఐఎంఆర్)25గా ఉంది. ప్రపంచంలోనే అత్యాధునిక వైద్య సదుపాయాలున్న అమెరికాలో 5.6 శాతం శిశు మరణాలు నమోదవుతుంటే, కేరళలో ఐదు శాతమే నమోదవుతున్నాయి. నవజాత శిశువుల మరణాల రేటు (నియోనేటల్ మోర్టాలిటీ) దేశ సగటు 18 శాతం కాగా, కేరళలో 4 శాతం కంటే తక్కువ. రాష్ట్ర అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతూ, నిధుల విడుదలకు మోకాలడ్డుతున్న మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని సవాలు చేస్తూనే.. ఈ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లోని కార్పొరేట్, ప్రైవేటు వైద్యరంగం అందించే సేవలను అధిగమించడం హర్షనీయం. దేశంలోనే అత్యధికంగా 37 శాతం శిశు మరణాలు బిజెపి పాలిత మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో నమోదయ్యాయి. మోడీ ప్రభుత్వం అత్యధిక నిధులు కట్టబెడుతున్నా బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఆరోగ్యం అథమంగానే ఉంటోంది. నీతి ఆయోగ్ నివేదికల ప్రకారమే 2019-20 నుంచి అన్ని ఆరోగ్య సూచీలలో కేరళ దేశంలో అగ్రస్థానంలో ఉంది. అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా లేదా అంతకంటే ఎక్కువగా ఉంది. కేరళ సగటు ఆయుర్దాయం 77 కాగా, ప్రపంచ సగటు 73.5. కేరళలో ప్రసవ సమయాలలో మరణాల రేటు లక్షకు 46 మాత్రమే. జాతీయ సగటు 97. 2018లో నిఫా వ్యాప్తిని 10 రోజుల్లోనే రాష్ట్రప్రభుత్వం నియంత్రించగలిగింది. కరోనాను నియంత్రించడంలో మోడీ ప్రభుత్వం మొదలు, బిజెపి పాలిత రాష్ట్రాలన్నీ చేతులెత్తేయగా, కేరళ ప్రభుత్వం, అప్పటి ఆరోగ్యశాఖ మంత్రి శైలజ టీచర్ చేసిన అవిరళ కృషిని ఐక్యరాజ్యసమితి ప్రత్యేకంగా అభినందించింది. 2021, 2022లో సంతానోత్పత్తి రేటు (టిఎఫ్‌ఆర్) దేశంలో 2 శాతంగా ఉండగా, 2023లో 1.9 శాతానికి తగ్గింది. జననాలు, మరణాలు ఒకదానికి ఒకటి సమతుల్యం చేసుకుంటే జనాభా స్థిరత్వం ఏర్పడుతుంది. ప్రస్తుతం యువ జనాభా అత్యధికంగా ఉన్న దేశాల్లో మనదేశం ముందుంది. ఆరోగ్యకరమైన, చదువుకున్న, నైపుణ్యం కలిగిన జనాభా నుంచే డెమోగ్రాఫిక్ డివిడెండ్ (జనాభా లాభం) లభిస్తుందని, యువజనాభా ఉత్పాదక శక్తిగా ఆవిర్భవిస్తుందని కేరళ మోడల్ నిరూపించింది. ఎల్‌డిఎఫ్ ప్రభుత్వాలు భూపంపిణీ, అధునాతన విద్య, వైద్యరంగం, మానవాభివృద్ధి కోసం పడిన తపన నేడు సత్ఫలితాలనిస్తోంది. మహిళలు, పిల్లలపై కేంద్రీకరణ ప్రజల సామర్థ్యాన్ని విపరీతంగా పెంచింది. ఇటీవల డిజిటల్ లిటరసీని సైతం సాధించి దేశానికి, ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచింది. ప్రజల కోసం అధికారాన్ని వెచ్చిస్తే, స్థానిక సంస్థలకు అధికారాలిస్తే సాకారమయ్యే అద్భుతాలను ఆవిష్కృతం చేసి, దేశానికే రోల్ మోడల్‌గా ఆవిర్భవించింది. విద్య, వైద్యరంగంలో అద్భుతాలతో 16 శాతంగా పెరిగిన వృద్ధ జనాభా సంక్షేమం కోసం ఈ ఏడాది ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్స్ కమిషన్, కేరళ రాష్ట్ర వృద్ధుల విధానం దేశానికి దిశానిర్దేశం చేసేవే. కేరళలాంటి రాష్ట్రాలకు అవసరమైన నిధులివ్వాల్సిన కేంద్రంగవర్నర్లు, జిఎస్‌టి నిధులను తొక్కిపెట్టడం తదితర రూపాల్లో అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడటం క్షమార్హం కాదు. ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు, మతాల మధ్య,కులాల మధ్య కుంపట్లు పెట్టడం,మణిపూర్ మాదిరిగా మంటలు రేపడం దేశ సర్వతోముఖాభివృద్ధికి ఆటంకం. కేరళ మోడల్‌ను అనుసరించే విధానాలను రూపొందించడం, తగిన వనరులను వినియోగించడం దేశ సర్వతోముఖాభివృద్ధికి అత్యవసరం.

# ఆందోళనకరం...



రాష్ట్రంలో ప్రతి ఏటా ఆత్మహత్యలు పెరుగుతుండటం తీవ్ర ఆందోళనకరం. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం దేశ వ్యాప్తంగా జరుగుతున్న బలవన్మరణాల్లో ఐదుశాతం ఆంధ్రప్రదేశ్ నుండే ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. 2014లో 6,101గా ఉన్న ఆత్మహత్యల సంఖ్య 2022 నాటికి 8,908కి పెరిగింది. 2014లో ప్రతి లక్షమంది జనాభాకు 12 ఆత్మహత్య రేటుగా ఉంటే 2022 లో అది 16.8కి పెరిగింది. విజయవాడలో ఒకే ఏడాదిలో 65 శాతం ఆత్యహత్యల పెరుగుదల నమోదు కాగా, విశాఖపట్నంలో 22 శాతం పెరుగుదల కనిపించింది. మరొక అధ్యయనం ప్రకారం ప్రతి ఏడాది రోడ్ ప్రమాదాలతో సమానంగా ఆత్మహత్యలు కూడా జరుగుతున్నాయి. సమైక్యరాష్ట్ర విభజన ముందునాటితో పోలిస్తే ఆ తరువాతే రాష్ట్రంలో ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. 1996-2013మధ్య రోజుకి 20 మంది ఆత్మహత్యలు చేసుకోగా, విభజన తరువాత 2014-2021 మధ్య రోజుకి 41 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. పాలకులు చెప్పే మాటలు ఎలా ఉన్నప్పటికీ రాష్ట్రం ఏ దిశలో సాగుతుందో చెప్పడానికి ఈ గణాంకాలు ఒక నిదర్శనం. అధికారికంగా కుటుంబ సమస్యలు, వ్యాధులు, అప్పుల బాధలను ఆత్మహత్యలకు కారణలుగా చెబుతున్నప్పటికీ అసలు కారణం ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే అని చెప్పకతప్పదు. సరళీకరణ ఆర్థిక విధానాల్లో భాగంగా పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ, కార్పొరేట్ అనుకూల విధానాలు ప్రజల మీద పెనుభారాన్ని మోపుతున్నాయి. దీంతో కుటుంబాలు తీవ్ర స్థాయిలో ఒత్తిడికి గురవుతున్నాయి. ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో దినసరి కూలీలు, రైతులు, నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో ఉన్నారు. 2022లో నమోదైన గణాంకాల ప్రకారమే మొత్తం ఆత్మహత్యల్లో మూడో వంతు ఆత్మహత్యలు రోజువారీ కూలీలవే. ఇది వారి ఆర్థిక అస్థిరత, సామాజిక భద్రతా లోపానికి నిదర్శనం. ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టించడంలో ప్రభుత్వాల వైఫల్యం యువతపై ప్రభావం చూపుతోంది. అన్నదాతల పరిస్థితి కూడా ఇంతే! పంటలకు గిట్టుబాటుధర లేక, చేసిన అప్పులు తీర్చలేక రైతులు ప్రాణలు తీసుకుంటున్నారు. వివిధ నివేదికల ప్రకారం 2014లో రాష్ట్రంలో 233 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోగా, 2022 నాటికి ఆ సంఖ్య 524కు చేరింది. ఒకవైపు అప్పులు తీర్చలేక రైతులు ప్రాణాలు తీసుకుంటుంటే, జీవనోపాధి లేక దినకూలీలు ఆత్మహత్యల బాట పడుతున్నారు. విద్యార్థులది మరో విషాద గాథ. 2022 సంవత్సరంలో 575 మంది విద్యార్థులు ప్రాణాలు తీసుకోవడం విద్యా వ్యవస్థలోని క్రూరత్వానికి నిదర్శనం. కార్పొరేట్ విద్యాసంస్థలు ర్యాంకుల కోసం విద్యార్థులపై అమానుష ఒత్తిడి పెడుతున్నాయి. విద్యార్థులలో తీవ్రస్థాయిలో అలజడి చెలరేగినప్పుడు కంటితుడుపు మాటలు చెబుతున్న నేతలు ఆ తరువాత వాటిని విస్మరిస్తుండటం దీనికి కారణం. మత్తు పదార్థాలకు బానిసలైన వారు చేసుకుంటున్న ఆత్మహత్యలు కూడా భారీగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తుంది. ఇక 2022లో చోటుచేసుకున్న మొత్తం 8,908 ఆత్మహత్యల్లో 2,141 మహిళలవే! ఈ పరిస్థితి దేనికి నిదర్శనమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆత్మహత్యలు వ్యక్తిగత బలహీనతలు కావు. వాటిని ప్రభుత్వాల విధానాలు, సమాజ బలహీనతల ఫలితంగానే చూడాలి! ఆత్మహత్యలకు పాల్పడిన కుటుంబాల పట్ల సానుభూతి చూపడం కన్నా ముందుగా ఆ పరిస్థితి రాకుండా చూడటం అవసరం. ప్రజల ప్రాణాలను కాపాడాలన్న చిత్తశుద్ధి నిజంగానే పాలకులకు ఉంటే ఆ దిశలో అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. ముందుగా మానసిక, ఆరోగ్య వసతులను బలోపేతం చేయాలి. హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేయడంతో పాటు, వాటిపై విస్తృత ప్రచారం చేయాలి. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సష్టించాలి.రైతులకు రుణ విముక్తి, ఉపాధి హామీ పనులకు నిధుల పెంపు, కార్మికులకు భద్రత, విద్యార్థులకు ఒత్తిడి రహిత విద్య అందుబాటులోకి తేవాలి. నిజానికి ఇవన్నీ ప్రజల హక్కులే. వాటిని సాధించుకోవడం కోసం సమాజంలోని అందరూ కలిసి కదలాలి. ప్రభుత్వంపై ఒత్తిడితీసుకువచ్చి వాటిని సాధించాలి.



## పొట్లకాయలు అంటే ఇష్టం లేదని దూరం పెడుతున్నారా..

# ఈ లాభాలను కోల్పోతారు..

పొట్ల కాయలు అంటే చాలా మందికి అంతగా నచ్చవు. వీటిని తినేందుకు అధిక శాతం మంది విముఖతను వ్యక్తం చేస్తుంటారు. ఇవి ఉండే కలర్, వీటి షేప్, టేస్ట్ వల్ల ఈ కాయలను తినేందుకు చాలా మంది అంతగా ఆసక్తిని చూపించరు. కానీ పొట్లకాయలను తినకపోతే అనేక లాభాలను కోల్పోయినట్లే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పొట్లకాయలను కేవలం ఇండియాలోనే కాక పలు ఆసియా దేశాల వాసులు కూడా తింటారు. పొట్లకాయలతో చాలా మంది కూర చేస్తుంటారు. పెరుగు లేదా పాలతో కలిపి పొట్లకాయలను వండి తింటారు. ఈ కూర ఎంతో రుచిగా ఉంటుంది. పొట్లకాయలను జ్యూస్‌లా చేసి రోజూ ఉదయం ఒక కప్పు మోతాదులో తాగుతుంటే అనేక లాభాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

బరువు తగ్గేందుకు..: పొట్లకాయల్లో క్యాలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారికి ఈ కాయలు ఎంతో మేలు చేస్తాయి. ఈ కాయలతో జ్యూస్ తయారు చేసి రోజూ తాగుతుంటే శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. పొట్లకాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ క్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. షుగర్ లెవల్స్‌ను నియంత్రిస్తుంది. పొట్లకాయల్లో ఉండే ఫైబర్ కారణంగా ఈ జ్యూస్‌ను తాగితే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువును నియంత్రణలో ఉంచుతుంది. పొట్లకాయల్లో మన శరీరానికి కావల్సిన అనేక విటమిన్లు, మినరల్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి.

రోగ నిరోధక శక్తికి..: పొట్లకాయల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. ఈ కాయల్లో ఉండే విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తుంది. చర్మాన్ని సంరక్షించే కొల్లాజెన్‌ను అధికంగా ఉత్పత్తి చేస్తుంది. పొట్లకాయల్లో అనేక బి విటమిన్లు ఉంటాయి. థయామిన్, రైబోఫ్లేవిన్, నియాసిన్ వంటివి ఈ కాయల్లో అధికంగా ఉంటాయి. ఇవి శరీర మెటబాలిజంను పెంచుతాయి. జీవక్రియలు సరిగ్గా నిర్వహించబడేలా చూస్తాయి. పొట్లకాయలను తినడం వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ఈ కాయల్లో హైపో గ్లైసీమిక్ గుణాలు ఉంటాయి. ఇవి షుగర్‌కు వ్యతిరేకంగా పనిచేస్తాయి. కనుక డయాబెటిస్‌ను అదుపులో ఉంచుతాయి.

లివర్ ఆరోగ్యానికి..: పొట్లకాయల్లో అనేక విటమిన్లు, బయో యాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. పొట్లకాయల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి ఆర్థరైటిస్ నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. ఈ కాయల్లో ఉండే డైయురెటిక్ గుణాలు శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లను బయటకు పంపుతాయి. దీంతో శరీరం డిటాక్స్ అవుతుంది. పొట్లకాయల్లో హెపాటో ప్రొటెక్టివ్ లక్షణాలు ఉంటాయి. అందువల్ల ఈ కాయల జ్యూస్‌ను రోజూ తాగుతుంటే లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. లివర్‌లోని వ్యర్థాలు బయటకు పోయి లివర్ క్లీన్ అవుతుంది. ఇలా పొట్లకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటున్నా లేదా వాటి జ్యూస్‌ను రోజూ తాగుతున్నా అనేక లాభాలను పొందవచ్చు.

## బ్లూ ఇయర్ అంటే ఏమిటి?



మా బాబుకు మూడేండ్లు. హుషారుగా ఉండేవాడు. చక్కగా మాట్లాడేవాడు. కానీ,ఈ మధ్య పిలిస్తే పలకడం లేదు. కొంచెం గట్టిగా పిలవాల్సి వస్తున్నది. డాక్టర్‌కు చూపిస్తే లోపల నీరు చేరింది. 'బ్లూ ఇయర్' ప్రాబ్లమ్ అన్నారు.దీనికి ఆపరేషన్ అవసరమా  మందులతో తగ్గుతుందా?మామూలుగా మధ్య చెవిలో (కర్ణభేరి పొర లేదా టింపానిక్ మెంబ్రేన్ వెనుక) నీరు చేరుతుంది. ధ్వని తరంగాలు సరిగా ప్రసరించకపోవడం వల్ల సరిగా వినిపించదు. బ్లూ ఇయర్‌కి తప్పనిసరిగా వైద్యం అవసరమని చెప్పలేం. కొంతకాలం ఎదురుచూసి వైద్యం చేయించుకోవచ్చు. ఈఎన్‌టీ వైద్యులు పరీక్షలు చేసి.. వినికిడి లోపం ఎంత ఉంది? ఇబ్బంది ఎంత తీవ్రంగా ఉందో గుర్తించి అవసరాన్ని బట్టి చిన్న ట్యూబ్‌ల వంటి గ్రామెట్స్‌ని కర్ణభేరి పొరలో పెడతారు. దీంతో వినికిడి సమస్య మెల్లమెల్లగా తగ్గిపోతుంది. ఆ ట్యూబ్‌లు ఆరు నెలల నుంచి సంవత్సరం లోపు బయట పడిపోతాయి. వినికిడి మెరుగవుతుంది. బ్లూ ఇయర్ సాధారణమైన సమస్యే. పూర్తిగా నయం అవుతుంది. కొన్నిసార్లు మాత్రమే గ్రామెట్స్ అమర్చాల్సి వస్తుంది. ఈఎన్‌టీ డాక్టర్ సలహా ప్రకారం వైద్యం చేయించండి. ఇది పెద్ద ఆపరేషన్ కాదు. కంగారు పడే సమస్య కాదు.

# పోషకాహారంతోనే ఆరోగ్యం..



పోషకాహారం అంటే శరీరానికి అవసరమైన పోషకాలను అందించే ఆహార పదార్థాల కలయిక. ఇది జీవనానికి అవసరమైన శక్తి, పెరుగుదల ఆరోగ్యానికి మద్దతును అందిస్తుంది. పోషకాహారం ద్వారా మనం తీసుకునే ఆహారం ద్వారా శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుంది. ముఖ్యంగా పిల్లల పెరుగుదలకు పోషకాహారం చాలా అవసరం. పోషకాహారం లోపం ఉంటే వివిధ రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. శరీరంలోని అవయవాలు, వ్యవస్థలు సరిగ్గా పనియేయటానికి పోషకాలు అవసరం. మాంసకృత్తులు, పిండిపదార్థాలు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు, నీరు వంటివి ఆరోగ్యానికి బాగా దోహదపడతాయి.

రోజు మొత్తంలో ఎంత బిజీగా ఉన్నా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం కోసం ఎంతోకొంత సమయాన్ని కేటాయించాల్సిందే. ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలి. శరీరానికి తగినంత విశ్రాంతి ఉండాలి. ఒత్తిడి లేని జీవితాన్ని గడపాలి. ఏదీ అతిగా చేయకూడదు. తినకూడదు. తాగకూడదు. మనలో చాలామంది ఆకలి వేసినప్పుడు కడుపు నింపుకోవటానికి ఏది అందుబాటులో ఉంటే అది తినేస్తుంటాం. ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండేందుకు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని రకాల ఆహారాలను ప్రతిరోజూ తీసుకోవాలి. అలా చేస్తే ఆరోగ్యంగా ఉంటాం. ఆరోగ్యంగా ఉంటేనే మంచి నిద్ర పడుతుంది. అవసరమైన నిద్ర, సరైన ఆహారం ఇవే ఎక్కువ కాలం జీవించేలా చేస్తాయి. పోషకాహారం ఎందులో ఉందో తెలుసుకోవటం ఉత్తమం. కొన్ని రకాల ఆహారాల్లో ఎక్కువ పోషకాలుంటాయి. మరికొన్నింటిలో తక్కువగా ఉంటాయి. శరీరంలోని అవయవాలు, వ్యవస్థలు సరిగ్గా పనిచేయటానికి పోషకాలు అవసరం. పోషకాహారంలో ఉండే ముఖ్యమైన పోషకాలు అనేక రూపాల్లో దొరుకుతాయి.

అవసరానికి మించి తినొద్దు: శరీరానికి శక్తి నిచ్చే ఆహారాన్ని తీసుకోవటం మేలు. మోతాదుకు మించి తీసుకోకూడదు. అంటే సరిపడా కేలరీలు ఉన్న ఆహారాన్నే తీసుకోవాలి. ఎన్ని కేలరీలు అవసరమనేది తెలుసుకుని తీసుకోవటం మంచిది. ఎందుకంటే బరువు తక్కువగా ఉన్న వారు ఎక్కువ కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఎక్కువ బరువు ఉన్న వారు తక్కువ కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ప్రస్తుత జీవన విధానంలో సాధారణ బరువు ఉండే వారికి ప్రతిరోజు 1600 నుంచి 1800 కేలరీలు ఉండే ఆహారం అవసరం అవుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అనునిత్యం తాజా పండ్లతోపాటు డ్రైఫ్రూట్స్, పెరుగు పదార్థాలను తీసుకుంటే శరీరానికి ఫైబర్, ప్రొటీన్లతోపాటు మంచి కేలరీలు అందుతాయని సూచిస్తున్నారు.

కేలరీలను అవసరాన్ని బట్టే తీసుకోవాలి: శరీరంలో కేలరీల శాతం ఎక్కువగా ఉంటే వాటిని తగ్గించుకునేలా ఆహారాన్ని ఎంపిక చేసుకోవాలి. ఇలాంటి వారు పంచదార, స్వీట్లు, ఫ్రైఫుడ్, కూల్‌డ్రింకులు, కేకులు, ఐస్‌క్రీములు, పిజ్జాలు, బర్గర్లు, ఆల్కాహాల్ వంటివి తీసుకోకూడదు. చిన్న పిల్లలకు పాలిచ్చే తల్లులు, గర్భవతులకు పోషకాలు అధికంగా అవసరం. అందువల్ల వారి ఆహారంలో ఎక్కువ కేలరీలు ఉండేలా చూడాలి. వారు పాలు, పండ్లు, డ్రైఫ్రూట్స్ ఎక్కువగా తీసుకోవాలి. మధుమేహం ఉన్న వారికి సరిపడా కేలరీలు ఉన్న ఆహారమే ఇవ్వాలి. టీబీ ఉన్న వారు అత్యధిక కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఎవ్వరికి వారు తాము చేసే పనిని బట్టి కూడా కేలరీల అవసరం మారుతూ ఉంటుంది. ఎక్కువగా పనిచేసే వారు ప్రతిరోజూ 2200 కేలరీల ఆహారాన్ని తీసుకోవచ్చు.


పిండిపదార్థాలు మేలు: ప్రతి ఒక్కరూ తమ శరీరానికి సరిపడా శక్తి కావాలంటే తినే భోజనంలో పిండి పదార్థాలు, ప్రొటీన్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు, నీరు సమపాళ్లలో ఉండేలా చూసుకోవాలి. అతిగా వద్దు. ఏదైనా సరిపడా తీసుకోవటం ఉత్తమం. రోజూ తినే అన్నం, చపాతీలను ఏదో ఒక పప్పుతో కలిపి తీసుకుంటే మంచిది. పిండి పదార్థాలకు ప్రొటీన్‌ను జతచేసినట్లే అవుతుంది.

మాంసాహారమూ మంచిదే: శరీరానికి కావాల్సిన కేలరీలు మాంసాహారంలో అధిక మొత్తంలో ఉంటాయి. వీటిలో ఎక్కువగా ఉండే కొవ్వులు శరీరంలోకి చేరతాయి. ఇలా కొవ్వు శరీరంలోకి పేరుకుపోవటం అంత మంచిదికాదు. అందువల్ల వారానికి ఒకసారో, రెండుసార్లో తినాలి. శరీరానికి కావాల్సిన ప్రొటీన్లు, ఎ,డి, ఇ విటమిన్లు, కొవ్వులు ఉండే కోడిగుడ్లను ఆహారంలో భాగంగా చేసుకోవటం మేలు. బ్రెడ్ కూడా అదనపు బలం కోసం తోడ్పడుతుంది. ప్రతి బ్రెడ్ స్లైస్‌లో 69 కేలరీలు ఉంటాయి.

డ్రైఫ్రూట్స్ మంచిదే!: ప్రతిరోజూ సాయంత్రం పూట ఏదో ఒక పండును తినటం ఎంతైనా మంచిదే. ఆకలి తీరకపోతే చిప్స్, బిస్కెట్లు, కేకులు, మిర్చీ బజ్జీలు, ఉప్పు కలిపిన పదార్థాలు కొందరు తింటుంటారు. అయితే ఇలాంటి వాటికి బదులుగా బాదంపప్పు, పిస్తాపప్పు, జీడిపప్పు, వాల్‌నట్స్ లాంటివి తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. ఇవే కాకుండా పెరుగుతో చేసిన పదార్థాలు, మజ్జిగ లాంటివి తీసుకుంటే శరీరానికి ప్రొటీన్లు, మంచి కొవ్వులు లభించి అదనపు శక్తిని ఇస్తాయి. యాపిల్ పండుతోపాటు మరికొన్ని వాల్‌నట్స్ వంటివి తీసుకుంటే ఆకలితోపాటు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

సీజనల్ ఫ్రూట్స్‌తో బలం: ఆయా సీజన్లలో వచ్చే తాజాపండ్లు తినడం ఎంతో మేలు. ప్రస్తుతం మామిడి, నేరేడు, పనస వంటి పండ్లు విరివిగా లభిస్తున్నాయి. ప్రతి ఒక్కరూ ఉదయమో, సాయంత్రమో ఏదో ఒక సమయంలో రోజులో ఒకటో రెండో పండ్లు తీసుకోవటం ఆరోగ్యపరంగా ఎంతో మేలు చేస్తుంది. అవి శరీరానికి శక్తిని అందిస్తాయి. మార్కెట్లో అనేక రకాల పండ్లు అందుబాటులో ఉంటున్నాయి. పండ్లలో అనేక రకాల పోషకాలు ఉంటాయి. వీటితోపాటు విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు దండిగా లభిస్తాయి. మామిడి, బొప్పాయి, అరటి వంటి లేత పసుపు రంగు ఉండే పండ్లలో విటమిన్ ఎ ఎక్కువగా ఉంటుంది. దీని ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. బత్తాయి,నారింజ వంటి పండ్లతో మంచి ఆరోగ్యం మెరుగుదల అవుతుంది. ఇవి తీసుకుంటే జలుబు చేస్తుందనేది అపోహ మాత్రమే. అది నిజం కాదని వైద్యనిపుణులు స్పష్టం చేస్తున్నారు. మొలకెత్తే గింజల్లోనూ పోషకాలు: తాజా పండ్లతోపాటుగా మొలకెత్తిన గిరజలు తిన్నా శరీరానికి అదనపు శక్తి చేకూరుతుంది. శాకాహారం తినేవారిలో బీ12 లోపం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల వారు ఉసిరి, క్యారెట్, ఖర్జూరం వంటి డ్రైఫ్రూట్స్‌ను తీసుకుంటే రకరకాల పోషకాలు శరీరానికి లభిస్తాయి.

## ఆ రెండింటి మిశ్రమంతో ఎన్నో అనారోగ్య సమస్యలకు చెక్‌పెట్టొచ్చు..!



ఈ ఉరుకులు, పరుగుల జీవితాల్లో వండుకుని తినడానికి కూడా సమయం ఉండటంలేదు. సంపాదన రేసులో పడి ఆరోగ్యంపై శ్రద్ధ తగ్గిస్తున్నారు. దాంతో చిన్న వయసులోనే అనేక ఆరోగ్య సమస్యలు తెచ్చుకుంటున్నారు. అయితే ఇప్పుడిప్పుడేజనాల్లోఆరోగ్యంపై అవగాహన పెరుగుతోంది. చాలామంది ఆయుర్వేద విధానాలను, వంటింటి చిట్కాల ను పాటిస్తున్నారు. వంటింట్లో లభించే పసుపు, తేనెతో ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ రెండింటినీ కలిపి తీసుకోవడంవల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

పసుపు, తేనె మిశ్రమం జీర్ణ వ్యవస్థను మెరుగుపరచడంలో బాగా పనిచేస్తుందని నిపుణులు అంటున్నారు. ఈ మిశ్రమం సహజసిద్ధమైన లాక్సేటివ్ ఏజెంట్‌గా పనిచేస్తుందట. ఇది సుఖ విరోచనానికి దోహదపడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలైన కడుపుబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను దూరం చేస్తుంది. పసుపు, తేనెలో విటమిన్ ఏ ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడంలో ఉపయోగపడుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. కణాలను రక్షిస్తాయి. పసుపు, తేనె కలిపి తీసుకోవడంవల్ల ఇన్‌ఫెక్షన్‌లు సైతం తగ్గుతాయి. అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు నుంచి ఉపశమనం కల్పించడంలో పసుపు, తేనె మిశ్రమం తోడ్పడుతుంది. ఒక గ్లాస్ నీళ్లలో తగినంత పసుపు, తేనె కలిపి రోజూ ఉదయాన్నే తాగాలి. ఈ మిశ్రమం చర్మాన్ని లోపల నుంచి శుభ్రపరిచి ప్రకాశవంతంగా చేస్తుంది. లోపల నుంచి జరిగే డీటాక్సిఫికేషన్ వల్ల ముడతలు, మొటిమలు లాంటి సమస్యలు తగ్గిపోతాయి. ఈ మిశ్రమంలో జీవక్రియ వేగాన్ని పెంచే గుణం ఉంది. ఆకలిని నియంత్రణలో ఉంచి, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. పసుపు, తేనె వేర్వేరుగా ఒకదానికొకటి అద్భుతమైన ఔషధ గుణాలు కలిగి ఉన్నాయి. అలాంటి వాటిని కలిపి తీసుకున్నప్పుడు అది శరీరానికి రెండు రెట్లు లాభం చేస్తుంది. ప్రతి రోజు ఉదయం దీన్ని తీసుకునే అలవాటు చేసుకుంటే కేవలం 15 రోజుల్లోనే మీ శరీరంలో తేడాలను గుర్తించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## ఆ రెండింటి మిశ్రమంతో ఎన్నో అనారోగ్య సమస్యలకు చెక్‌పెట్టొచ్చు..!

ఈ ఉరుకులు, పరుగుల జీవితాల్లో వండుకుని తినడానికి కూడా సమయం ఉండటం లేదు. సంపాదన రేసులో పడి ఆరోగ్యంపై శ్రద్ధ తగ్గిస్తున్నారు. దాంతో చిన్న వయసులోనే అనేక ఆరోగ్య సమస్యలు తెచ్చుకుంటున్నారు. అయితే ఇప్పుడిప్పుడే జనాల్లో ఆరోగ్యంపై అవగాహన పెరుగుతోంది. చాలామంది ఆయుర్వేద విధానాలను, వంటింటి చిట్కాలను పాటిస్తున్నారు. వంటింట్లో లభించే పసుపు , తేనె తో ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ రెండింటినీ కలిపి తీసుకోవడంవల్ల ఎన్నో రకాలఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..  పసుపు, తేనె మిశ్రమం జీర్ణ వ్యవస్థను మెరుగుపరచడంలో బాగా పనిచేస్తుందని నిపుణులు అంటున్నారు. ఈ మిశ్రమం సహజసిద్ధమైన లాక్సేటివ్ ఏజెంట్‌గా పనిచేస్తుందట. ఇది సుఖ విరోచనానికి దోహదపడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలైన కడుపుబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను దూరం చేస్తుంది. పసుపు, తేనెలో విటమిన్ ఏ ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడంలో ఉపయోగపడుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. కణాలను రక్షిస్తాయి. పసుపు, తేనె కలిపి తీసుకోవడంవల్ల ఇన్‌ఫెక్షన్‌లు సైతం తగ్గుతాయి. అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు నుంచి ఉపశమనం కల్పించడంలో పసుపు, తేనె మిశ్రమం తోడ్పడుతుంది. ఒక గ్లాస్



నీళ్లలో తగినంత పసుపు, తేనె కలిపి రోజూ ఉదయాన్నే తాగాలి. ఈ మిశ్రమం చర్మాన్ని లోపల నుంచి శుభ్రపరిచి ప్రకాశవంతంగా చేస్తుంది. లోపల నుంచి జరిగే డీటాక్సిఫికేషన్ వల్ల ముడతలు, మొటిమలు లాంటి సమస్యలు తగ్గిపోతాయి. ఈ మిశ్రమంలో జీవక్రియ వేగాన్ని పెంచే గుణం ఉంది. ఆకలిని నియంత్రణలో ఉంచి, బరువు తగ్గడంలో సహాయపడు తుంది. పసుపు, తేనె వేర్వేరుగా ఒకదానికొకటి అద్భుతమైన ఔషధ గుణాలు కలిగి ఉన్నాయి. అలాంటి వాటిని కలిపి తీసుకున్నప్పుడు అది శరీరానికి రెండు రెట్లు లాభం చేస్తుంది. ప్రతి రోజు ఉదయం దీన్ని తీసుకునే అలవాటు చేసుకుంటే కేవలం 15 రోజుల్లోనే మీ శరీరంలో తేడాలను గుర్తించవచ్చని నిపుణులు  చెబుతున్నారు.

# పొట్టకు భారం



అనారోగ్యకరమని తెలిసినా జంక్‌ఫుడ్ అంటే చాలామందికి నోరూరుతూనే ఉంటుంది. నాలుక కట్టేసుకోవడం కష్టమైపోతుంది. అయితే జంక్‌ఫుడ్ పరిమితికి మించి తీసుకుంటే అరగడానికి చాలా సమయం పడుతుంది. పొట్టలో ఇబ్బందులు వస్తాయి. కాబట్టి, ఆరోగ్యకరమైన చిరుతిండ్లే ఎంచుకోవాలి. ఒకవేళ జంక్‌ఫుడ్ తినకుండా ఉండటం కష్టంగా ఉంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి. బర్గర్లు, పిజ్జాలు, చిప్స్, కుకీలు, ఐస్‌క్రీమ్‌లు, ఫ్రైడ్ చికెన్, హాట్ డాగ్స్, సాసేజ్ లాంటి ప్రాసెస్డ్ మాంసాహారాలు, సమోసాలు లాంటి నూనెలో బాగా వేయించినవి జంక్‌ఫుడ్ కిందికి వస్తాయి. వీటిలో ప్రొటీన్లు, కొవ్వులు, స్టార్చ్, చక్కెరలు, కార్బొహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి అరగడానికి 3 నుంచి 6 గంటలు పడుతుంది. జంక్‌ఫుడ్స్ జీర్ణం కావడానికి మరిన్ని జీర్ణక్రియ ఎంజైములు అవసరమవుతాయి. పైగా ఈ జంక్‌ఫుడ్స్‌లో కృత్రిమ రంగులు లాంటివి కలుపుతారు. ప్రిజర్వేటివ్స్, రుచి పెంపుచేసే పదార్థాలను జోడిస్తారు. ఇవి జీర్ణక్రియను మందకొడిగా చేస్తాయి. జీర్ణ వ్యవస్థ మీద అదనపు భారాన్ని మోపుతాయి. మితిమీరి తిన్నారంటే జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. కడుపులో అసౌకర్యం, ఉబ్బరం, జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. ఇరిటబుల్ బోవెల్ డిసీజ్, యాసిడ్ రిఫ్లెక్స్ లాంటి పొట్ట సమస్యలు ఉన్నవాళ్లకు జంక్‌ఫుడ్ అరగడానికి ఎక్కువ సమయం పడుతుంది. కడుపులో ఇబ్బందిగా కూడా ఉంటుంది.

# ‘ప్రపంచీకరణ.. కరువులు’



‘ఎగుమతులకు పనికొచ్చే’ పంటలను మరింత ఎక్కువగా పండించాలని భారతీయ రైతులకు ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చాడు. మన రైతులు ఆహారధాన్యాల సాగు నుంచి వైదొలగాలని, దేశం ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవాలన్నదే ఆ పిలుపు సారాంశం. ప్రపంచ బ్యాంక్, దాని తరఫున వకాల్తా పుచ్చుకుని ఇక్కడ మాట్లాడే భారతీయ ఆర్థిక శాస్త్రవేత్తలు కొంత కాలంగా ఇస్తున్న సలహా ఇదే. సామ్రాజ్యవాద దేశాలు కోరుతున్నదీ ఇదే. అనేక సంవత్సరాలుగా అమెరికాలో రైతులకు భారీ సబ్సిడీలు ఇస్తున్నారు.

ఆ దేశంలో పండే ఆహారధాన్యాల విలువలో దాదాపు సగం మేరకు ఆ సబ్సిడీ ఉంటుంది. దాంతో అక్కడి రైతులు పండించే ఆహారధాన్యాల నిల్వలు కూడా బాగా పేరుకుపోతున్నాయి. వాటిని చెల్లగొట్టుకోవాలంటే భారతదేశం వంటి మార్కెట్లే వారికి దారి. అందుకోసం ఇక్కడి రైతులు ఆహార పంటల సాగు నుండి మారి అమెరికా వంటి దేశాల్లో పండించడం సాధ్యం కాని పంటలను పండించేలా ఒత్తిడి తెస్తున్నారు. సామ్రాజ్యవాదుల ఈ కోరికకు అనుగుణంగానే ఇక్కడ మోడీ రైతులకు సలహా ఇస్తున్నాడు.

గతంలో మోడీ ప్రభుత్వం తెచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాల సారాంశం కూడా ఇదే. ఆహార పంటల సాగునుండి వైదొలగి సామ్రాజ్యవాద దేశాలకు కావలసిన పంటను పండించేలా రైతులను నెట్టడమే వాటి అసలు ఉద్దేశం. అంతకు ముందు వరకూ కనీస గిట్టుబాటు ధరలు రైతులకు గ్యారంటీ చేసే విధంగా ప్రభుత్వం బాధ్యత వహించి మద్దతు ధరలను ప్రకటించి అమలు చేస్తూ వుండే విధానం ఉండేది. మొదట అటువంటి మద్దతును వ్యాపార పంటల విషయంలో తొలగించారు. ఆ తర్వాత ఆహార పంటల విషయంలోనూ తొలగించడానికి ప్రయత్నించారు. కాని రైతులు ఏడాదికి పైగా జరిపిన పోరాటం ఫలితంగా ఆ నల్ల చట్టాలను వెనక్కు తీసుకుని మద్దతు ధర విధానాన్ని ఆహార పంటల విషయంలో కొనసాగిస్తున్నారు. ఇది మోడీ ప్రభుత్వానికి కాని, సామ్రాజ్యవాదులకు గాని బొత్తిగా రుచించని విషయం. అందుకే వాళ్ళిద్దరూ తమ ప్రయత్నాన్ని మాత్రం విడిచిపెట్టడం లేదు. తాజాగా మోడీ రైతులకు ఇచ్చిన సలహా ఈ వాస్తవాన్నే ధృవపరుస్తోంది.

ఆహార పంటల నుండి వైదొలగి ఎగుమతులకు పనికివచ్చే పంటల వైపు, అంటే వ్యాపార పంటల వైపు మళ్ళడం వలన నిజానికి రైతులకే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని చెప్తూ ప్రపంచబ్యాంక్ తరఫున వకాల్తా పుచ్చుకున్న వారంతా రైతన్నల ఆందోళన కొనసాగుతున్న కాలమంతా ప్రచారం చేస్తూనే వచ్చారు. రైతులు ఆ విధంగా తమ సాగును మళ్ళించడానికి అవరోధంగా ఉన్నది మద్దతు ధరల విధానం అని,దానినిరద్దు చేస్తేఅప్పుడు రైతుల వ్యాపార పంటలవైపుమళ్ళుతారని, దాని వలన వారికి ఎక్కువ ప్రయోజనాలు కలుగుతాయని వారా కాలమంతా పనిగట్టుకుని ప్రచారం చేశారు. కాని రైతులకు కనీస మద్దతు ధర వ్యవస్థ ప్రాధాన్యత బాగా తెలుసు. ఒకసారి ఆ విధానాన్ని గనుక రద్దు చేస్తే ఆ తర్వాత మన రైతులు ప్రపంచ మార్కెట్లో ఆహార పంటల ధరల ఎగుడుదిగుడుల మాయాజాలంలో చిక్కుపడిపోతారు. గతంలో వ్యాపార పంటల విషయంలో వారికి వచ్చిన అనుభవం ఇదే. వ్యాపార పంటల ధరల విషయంలో ఆ పంటలు దిగుబడికి వచ్చే సమయంలో అమాంతం వాటి ధరలు పడిపోవడం అనేది మన రైతులకు అనుభవవేద్యమే.

దానికి తోడు ఆ వ్యాపార పంటలను సాగు చేయడానికి ఎక్కువ పెట్టుబడులు అవసరమౌతాయి. అందుకోసం భారీ రుణాలు తీసుకోవలసి వస్తుంది. అలా తీసుకున్న రుణాలను ధరల పతనం తర్వాత చెల్లించడం రైతులకు అసాధ్యం అవుతుంది. అలా రుణాలను తీర్చలేని పరిస్థితులు ఏర్పడినందువల్లే గత మూడు దశాబ్దాల కాలంలో వ్యాపార పంటలు పండిచే రైతుల్లో నాలుగు లక్షల మందికి పైగా ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అందుచేత రైతులకు ఎంతో కొంత రక్షణ కల్పించే కనీస మద్దుతు ధర వ్యవస్థను రద్దు చేయడానికి మోడీ ప్రభుత్వం నల్ల చట్టాల ద్వారా ప్రయత్నించినప్పుడు వారంతా దానిని బలంగా వ్యతిరేకించారు. ఆ మద్దతు ధర వ్యవస్థ గనుక రద్దయితే తమ భవిష్యత్తు ఎలా ఉండబోతోందో వారికి స్పష్టంగా తెలుసు.

కనీస మద్దుతు ధర వ్యవస్థ గనుక లేకపోతే ఆహార పంటల సాగునుంచి వ్యాపార పంటల సాగు వైపు మళ్ళడం, అటువంటి వ్యాపార పంటలను పండించిన తర్వాత వాటిరేట్లు పడిపోయి చేసిన అప్పులు తీర్చలేకపో వడం, దేశం మొత్తానికి–రైతాంగంతో సహా–ఆహార భద్రత లేకుండా పోవడం, ఇదంతా కరువుల రూపంలో మన ముందు దర్శనమిస్తుంది. అటువంటి కరువులు చాలా ఆఫ్రికన్ దేశాలలో సంభవించాయి. అక్కడ ఆహార పంటల నుండి వ్యాపార పంటల వైపు ప్రపంచీకరణ వ్యవస్థలో రైతులు మళ్ళడంతో అది కరువులకు దారి తీసింది.

”ప్రమాదకర మార్గం” అన్న తన గ్రంథంలో ఆర్థికవేత్త అమియా కుమార్ బాగ్చీ ఈ కరువులను ”ప్రపంచీకరణ కరువులు” అని సరిగ్గా అతికినట్టు వర్ణించారు.

ఈ కరువులు ఎందుకు వస్తాయి? కారణాలేమిటి? ఒక దేశం ఆహార పంటల సాగును మానేసి దానికి బదులు వ్యాపార పంటలను సాగు చేయడం మొదలుపెడితే, ఆ వ్యాపార పంటల ధరలు పడిపోయిన ఏడాది ఆ దేశానికి విదేశీ మారక ద్రవ్యం రూపంలో రావలసిన ఆదాయం రాకుండా పోతుంది. అలా పడిపోయినప్పుడు తాను ఆహార అవసరాలకు దిగుమతి చేసుకునే ధాన్యాలకు చెల్లించవలసిన విదేశీ మారకద్రవ్యం ఉండదు. వ్యాపార పంటల ధరలతో పోల్చినప్పుడు ఆహార పంటల ధరలలో ఎగుడుదిగుడులు తక్కువగా ఉంటాయి. వ్యాపార పంటల ధరలు పడిపోయినా, ఆహారధాన్యాల ధరలు పడిపోయే అవకాశం తక్కువ. అందుచేత ఆహార ధాన్యాల దిగుమతికి చెల్లించవలసిన విదేశీ మారకద్రవ్యం సరిపడా లేకపోయేసరికి దేశంలో తలసరి ఆహార ధాన్యాల లభ్యత పడిపోతుంది. అప్పుడు కరువు పరిస్థితులు నెలకొంటాయి.

ఏదో ఒక విధంగా ప్రభుత్వం ఏ ”సహాయమో” అర్థించి ప్రజలకు కావలసిన ఆహారధాన్యాలను సేకరించిందను కుందాం. అప్పుడు కూడా ఇబ్బంది ఉంటుంది. వ్యాపార పంటలు పండించి దివాలా ఎత్తిన రైతుల దగ్గర ఈ ఆహార ధాన్యాలను కొనుగోలు చేయడానికి సరిపడా ధనం ఉండదు. వారందరికీ ఆహార ధాన్యాలు అందాలంటే అప్పుడు ‘సహాయం’తోబాటు రైతులకు వాటిని కొనుగోలు చేయడానికి వీలుగా సబ్సిడీలు కూడా చెల్లించాలి. లేదా ఉచితంగా సరిపడా ఆహారధాన్యాలను వారికి సరఫరా చేయగలగాలి. లేకపోతే కరువును నివారించడం సాధ్యం కాదు.

ఇక్కడ ఇంకో సమస్య కూడా ఉంది. ఆహార పంటల సాగులో లభించే ఉపాధి (కూలీల అవసరం) వ్యాపార పంటలలో ఉండదు. వ్యాపార పంటలవైపు మళ్ళితే వారికి పనులు దొరకవు. అలా వ్యవసాయ పనులు దొరకని కూలీలకు ఆహార ధాన్యాన్ని కొనుగోలు చేసే శక్తి ఉండదు. అందుచేత ఆహార ధాన్యాలు తగినంత దిగుమతి చేసుకోలేని స్థితి ఏర్పడినా, లేక దిగుమతి చేసుకున్న ధాన్యాన్ని కొనుగోలు చేసే శక్తి దిగజారిపోయినా కరువు పరిస్థితులు తప్పవు. అందుచేత దేశ ఆహార భద్రతను దెబ్బతీసి రైతాంగాన్ని వ్యాపార పంటల సాగు వైపు నెట్టడం అనేది దేశాన్ని కరువు కాటకాలలోకి నెడుతుంది. నయా ఉదారవాద వ్యవస్థలో, ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాలలో, ప్రత్యేకించి ఆఫ్రికా దేశాలలో ఇదే జరిగింది. మన దేశం ఇంతవరకూ ఇటువంటి పరిస్థితి ఏర్పడకుండా నివారించగలిగింది. కాని ఇప్పుడు ప్రధాని మోడీ సలహాను రైతాంగం పాటిస్తే మాత్రం నివారించడం సాధ్యపడదు.

ఆహార ధాన్యాల అవసరాలకు దిగుమతుల మీద ఆధారపడడం ఉచితం కాదు అని చెప్పడానికి కేవలం అది కరువుకు దారి తీస్తుందన్న ఒక్కటే కారణం కాదు. ఆహార ధాన్యాల కోసం ప్రధానంగా దిగుమతుల మీద ఆధారపడిన దేశాలకు మరొక ముప్పు కూడా ఉంది. క్యూబా, ఇరాన్, వెనిజులా, రష్యా, ఉత్తర కొరియా వంటి దేశాల ప్రభుత్వాలు తనకు లొంగి నడుచుకోవడం లేదన్న అక్కసుతో వాటిమీద ఏకపక్షంగా అమెరికా ఆంక్షలు విధించింది. ఇంకా చాలా దేశాల మీద కూడా ఈ విధమైన ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఈ ఆంక్షల పేరుతో అమెరికా ఆ దేశాలతో వ్యాపారం చేయదు, తక్కిన దేశాలను కూడా వ్యాపారం చేయనివ్వదు. అటువంటి స్థితిలో ఆ ఆంక్షలకు గురైన దేశం గనుక ఆహార ధాన్య అవసరాలకోసం దిగుమతుల మీద ఆధారపడి వుంటే అప్పుడు పరిస్థితి ఏమిటి? ఈ ఆంక్షలలో ఆ యా దేశాల విదేశీ మారక నిల్వలను జప్తు చేయడం అనే చర్య కూడా ఒకటి ఉంది. అదే జరిగితే అప్పుడు జరిగే వినాశకర పర్యవసానాలను ఊహించుకోగలమా? సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి నిలబడడానికి పూనుకున్నప్పుడు గాజాలో ఎంత నరమేధం జరిగిందో, దానిని ఆ సామ్రాజ్యవాద దేశాల ప్రభుత్వాలన్నీ ఎంతగా సమర్థించాయో మనం చూస్తున్నాం. అటువంటప్పుడు సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి తలపడడానికి ఎన్ని దేశాలు ముందుకు రాగలుగుతాయి?

ఇప్పుడు ట్రంప్ సుంకాల యుద్ధం సాగిస్తున్నది మన దేశాన్ని ఆహారధాన్యాల దిగుమతి మీద ఆధారపడే దేశంగా మార్చడానికే. అదే జరిగితే మన దేశ స్వయం నిర్ణయాధికారం హరించుకుపోవడం ఖాయం. సామ్రాజ్యవాదుల బంటు హోదాకి మన దేశం దిగజారడం అనివార్యం ఔతుంది.రైతులకు ఈ విధంగా ఆహారధాన్యాల సాగు నుండి వ్యాపార పంటల సాగు దిశగా మారమని సలహా ఇస్తున్న మన ప్రధానికి సైతం ఈ విషయం మీద స్పష్టత ఉందా? అనుమానమే. మన పాలకుల పరిస్థితి ఇలా ఉండడం కూడా సామ్రాజ్యవాదుల ఒత్తిళ్ళకు తలొగ్గడానికి దోహదం చేస్తుంది.

## పదిహేనేళ్ల నినాదం వెనక చాలా వ్యూహం



**విజయవాడ,తెలంగాణ దిశ:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ పదిహేనేళ్ల నినాదం వెనక చాలా వ్యూహం ఉందంటున్నారు. పవన్ కల్యాణ్ పదే పదే పదిహేనేళ్ల పాటు కూటమి కలసి ఉంటుందని చెబుతూ వస్తున్నారు. అయితే వచ్చే ఎన్నికల నాటికి పవన్ కల్యాణ్ పెట్టే షరతులు కూడా మారతాయంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంటే పవన్ కల్యాణ్ గౌరవంగా వ్యవహరిస్తున్నారు. అదే సమయంలో తనతో పాటు తన కుటుంబ సభ్యులను ఇబ్బందిపెట్టే విధంగా మాట్లాడినా మిత్రధర్మం కోసం పవన్ కల్యాణ్ సహిస్తూ కూటమి విచ్ఛిన్నం కాకపోవడానికి తానే కారణమని గట్టిగా చెప్పదలచుకున్నా రు. ఇప్పటి వరకూ మిత్రపక్షాల్లో ఉన్న టీడీపీ నేతలు మాత్రమే జనసేన పై కొంత నోరు జారారుఅదేసమయంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాత్రం చాలా వరకూ సంయమనం పాటిస్తూ వస్తున్నారు. అందుకు దూరాలోచన కారణమన్నది రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చ. మొన్నటి ఎన్నికల్లో హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ తో విజయం సాధించిన ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టగలిగారు. కీలకమైన పంచాయతీరాజ్, అటవీ, పర్యావరణ శాఖ వంటివాటిని ఏరికోరి తీసుకున్నారు. అంతేకాదు కొన్ని విషయాల్లో ప్రభుత్వ నిర్ణయాలను కూడా మంత్రి మండలి సమావేశాల్లో ప్రశ్నిస్తున్నారు. గతంలో అమరావతి రాజధాని రైతుల నుంచి అదనపు భూముల విషయంలో అభ్యంతరాలు తెలపడంతో పాటు ఇటీవల లూలూ సంస్థ పెట్టిన షరతులను కూడా ప్రశ్నించి తాను అవసరమైనప్పుడు ప్రశ్నిస్తానని సిగ్నల్స్ అధికార టీడీపీకి ఇవ్వగలిగారు.మరోవైపు 2024 ఎన్నికల వరకూ ఆయన ఎమ్మెల్యేగా కూడా ఎన్నిక కాలేదు. దీంతో అనుభవం లేకపోవడంతో సీట్ల పంపకంలో గాని, చివరకు మంత్రి పదవుల విషయంలోగాని ఒకింత రాజీ పడ్డారు. తాను తక్కువ సంఖ్యలో సీట్లు తీసుకున్నానని ఆయనకు తెలుసు. జనసైనికులకే కాదు తన అభిమానులకు కూడా అది నచ్చదని తెలిసినా చంద్రబాబు అనుభవానికి పెద్దపీట వేయాలని సహకరించారు. ఇకపై అలా ఉండదంటున్నారు. ఎందుకంటే ఉప ముఖ్యమంత్రిగా ఎటూ వచ్చే ఎన్నికల నాటికి ఐదేళ్ల అనుభవం ఉంటుంది. అందుకే వచ్చే ఎన్నికల్లో షరతులు ఉంటాయన్నది జనసైనికుల నుంచి వినిపిస్తున్నమాట. అలాగే సీట్ల విషయంలోనూ రాజీ ఉండదన్న అభిప్రాయం పార్టీ నేతల నుంచి వ్యక్తమవుతుంది. తనకు కూటమి కలసి ఉండటం ఎంత అవసరమో టీడీపీకి అంతకంటే ఎక్కువ అవసరం కావడంతో ఈరోజు షరతులు వర్తిస్తాయని జనసైనికులు బాహాటంగానే చెబుతున్నారు.

## యాక్టివ్ అయిన కేడర్



**విజయవాడ,తెలంగాణ దిశ :**వైసీపీ అధినేత జగన్ పార్టీకి కేవలం పదహారు నెలల్లోనూ ఆంధ్రప్రదేశ్ లో కొంత ఊపు కనిపిస్తుందని ఆ పార్టీ నేతలు అంచనా వేసుకుంటున్నారు. అందుకే ఇన్నాళ్లూ బయటకు రాని వారు కూడా ఇప్పుడు వైసీపీకి వచ్చే క్రేజ్ ను చూసి తిరిగి యాక్టివ్ అవుతున్నారు. ఇప్పటి వరకూ వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారం వస్తుందో రాదో అన్న అనుమానంతో ఇంటి గడప దాటని నేతలు కూడా నేడు బయటకు వచ్చి అధికార పార్టీ పై విమర్శలు చేస్తున్నారు. జనం నాడి కొంత తెలియడంతో వారి మనసులు కూడా మారాయంటున్నారు. వైసీపీ అధికారం కోల్పోయిన పదిహేను నెలల నుంచి కనిపించని నేతలు నేడు బయటకు రావడంతో పాటు వైసీపీ ఇచ్చిన కార్యక్రమాలకు కూడా హాజరవుతున్నారు.అదే సమయంలో మీడియా సమావేశాలు కూడా పెట్టి అధికార పార్టీపై విమర్శలు చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకూ గుడివాడ అమర్ నాథ్, పేర్ని నాని, జోగి రమేష్, ఆర్కే రోజా, విడదల రజనీ, బొత్స సత్యనారాయణ వంటి నేతలు మాత్రమే మీడియాలో అధికార పార్టీపై విమర్శలు చేయడానికి ముందుండే వారు. కానీ దూరంగా ఉండే ధర్మాన ప్రసాదరావు వంటి నేతలు కూడా బయటకు వస్తున్నారంటే పార్టీకి కొంత హైప్ కనపడుతుందన్న భావన నేతల్లో వ్యక్తమవుతుంది. కేవలం పదహారు నెలల్లోనే వైసీపీ నేతలు ఇంత యాక్టివ్ అయితే రానున్న కాలంలో మరింతగా బయటకు వచ్చి ప్రజల్లోకి వెళతారన్న అంచనాలో కేంద్ర పార్టీ కార్యాలయం కూడా ఉందన్నది వాస్తవం.ముఖ్యంగా జగన్ పర్యటనలకు జనం నుంచి మంచి స్పందన రావడంతో పాటు క్యాడర్ కూడా భయం లేకుండా వచ్చి పాల్గొనడంతో ఈ మార్పునకు కారణమని అంటున్నారు. అనేక అంశాలు వైసీపీకి ప్లస్ గా మారాయన్న లెక్కలు వేసుకుంటున్నారు. ప్రధానంగా గుంటూరు మిర్చి రైతులు, పొదిలి పొగాకు రైతులు, బంగారుపాళ్యంలో చిత్తూరు మామిడి రైతుల కోసం వెళ్లిన పర్యటనతో పాటు పల్నాడు పర్యటన, తాజాగా ఉత్తరాంధ్ర పర్యటన కూడా సక్సెస్ కావడంతో ఒక్కొక్కరుగా నేతలు బయటకు వస్తున్నారు. దీంతో పాటు మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ అంశంతో పాటు కల్తీ మద్యం ఘటన కూడా తమకు అనుకూలంగా మారుతుందని అంచనా వేసుకుని మరీ నేతలు బయటకు వస్తున్నారని వైసీపీ కీలక నేత ఒకరు చెప్పారు. మొత్తం మీద రానున్న రోజుల్లో వైసీపీ నేతలు ఇక జనం బాట పట్టే అవకాశాలు మాత్రం స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## స్టేట్స్ లో ట్వీట్స్ వార్...

**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :** స్టేట్స్ అండ్ ట్వీట్స్ వార్ నడుస్తూనే ఉంది. ఏపీ, కర్ణాటక మినిస్టర్స్ మధ్య ఇన్వెస్ట్‌మెంట్స్‌పే డైలాగ్ వార్ కొనసాగుతోంది. బెంగళూరులో రోడ్లు బాలేవు..సౌకర్యాలు కల్పించడం లేదని కంపెనీల సీఈవోలు పెట్టిన పోస్టులతో వివాదం మొదలై..లోకేశ్ రెస్పాండ్‌తో హాట్ టాపిక్ అయింది. ఇప్పుడు మరోసారి గూగుల్ డేటా సెంటర్‌పై కర్ణాటక ఐటీ మినిస్టర్ చేసిన ట్వీట్‌కు లోకేశ్ అదే స్థాయిలో రియాక్ట్ కావడం ఆసక్తికరంగా మారింది. కర్ణాటక మంత్రులు?ఏపీ ఐటీ మినిస్టర్ లోకేశ్ మధ్య ట్వీట్ వార్ ఇంట్రెస్టింగ్‌గా మారింది. బెంగళూరులో పరిశ్రమలను రన్ చేయలేకపోతున్నామని అక్కడి నుంచి వెళ్లిపోతామంటూ పలువురు ఇండస్ట్రియలిస్టులు స్టేట్‌మెంట్లు ఇవ్వడం ఆ మధ్య చర్చకు దారితీసింది. ఇదే అదునుగా..ఏపీకి వచ్చేయండి..మీకు రెడ్ కార్పెట్ వెల్‌కమ్ అంటూ లోకేశ్ చేసిన ట్వీట్స్ ఆసక్తికరంగా మారాయి. బెంగళూరులో రోడ్లు, ఇతర సౌకర్యాలు, వసతులపై ఏరో స్పేస్ పార్క్, బ్లాక్ బక్ అనే పరిశ్రమ అసంతృప్తిపై గతంలోనే లోకేశ్ రియాక్ట్ అయ్యారు.ఏరో స్పేస్ పార్క్‌ను అనంతపురంకు..బ్లాక్ బక్ పరిశ్రమలను విశాఖపట్నానికి తరలించాలని కోరారు. దీంతో కర్ణాటక రాజకీయాల్లో కాక రేగింది. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం వల్లే పరిశ్రమలు ఏపీకి తరలిపోతున్నాయని అక్కడి విపక్షాలు సిద్దరామయ్య సర్కార్‌పై అటాక్ స్టార్ట్ చేయడంతో..15 రోజుల క్రితం పెద్ద రచ్చే అయింది. అప్పటినుంచే ఏపీ, కర్ణాటక మంత్రుల మధ్య ట్వీట్ వార్ మొదలై..ఈ మధ్య కాస్త చల్లబడిందిఇప్పుడు గూగుల్ డేటా సెంటర్‌పై కర్ణాటక ఐటీ మినిస్టర్ ప్రియాంక్ ఖర్గే చేసిన కామెంట్స్ చర్చకు దారి తీస్తున్నాయి. ఏపీ ప్రభుత్వం అడ్డగోలుగా రాయితీలు ఇచ్చి గూగుల్ డేటా సెంటర్‌ను ఏపీకి తెచ్చుకుందన్నారాయన. అన్ని రాయితీలు ఇస్తే ఏ రాష్ట్రం అయినా పెట్టుబడులు తెచ్చుకోవచ్చన్నారు. అంతేకాదు ఏపీ అప్పులు ఇప్పుడు దాదాపు రూ.10 లక్షల కోట్లకు పెరిగాయని, కేవలం ఒక సంవత్సరంలోనే రూ.లక్షా 61 వేల కోట్లకుపైగా అప్పులు తీసుకున్నారని కూడా ప్రియాంక్ ఖర్గే ట్వీట్ చేశారు.ఆంధ్రా ఫుడ్ స్పైసీగా ఉంటుందని..ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో కాస్తంత ఘాటు ఉన్నా..దాన్ని ఆస్వాదిస్తారు. కానీ పోషకాహార నిపుణులు ఆహారంలో సమతుల్యత ఉండాలని సిఫార్సు చేస్తున్నారు. అలాగే ఆర్థికవేత్తలు కూడా బ్యాలెన్స్‌డ్ బడ్జెట్‌ను మెయింటేన్ చేయాలని చెబుతున్నారంటూ ప్రియాంక్ ఖర్గే తన ట్వీట్‌లో చెప్పుకొచ్చారు. ఏపీ ఐటీ మంత్రి లోకేశ్..ప్రియాంక్ ఖర్గేకు కౌంటర్ ఇచ్చారు. ఏపీకి గూగుల్ డేటా సెంటర్ రావడంపై పొరుగు రాష్ట్రాల్లో అలజడి మొదలైందన్నారు. ఆంధ్రా ఆహారం కారంగా ఉంటుందని అంటున్నారని, తమ పెట్టుబడులు కూడా అలాగే అనిపిస్తున్నాయని చురకలు అంటించారు. పొరుగువారికి ఇప్పటికే ఆంధ్రా కారం ఘాటు సెగ తగులుతుందని లోకేశ్ ఇచ్చిపడేశారు. ఈ ట్వీట్ వార్ లో ఏపీ ఐటీ మినిస్టర్ చుట్టూ చర్చ జరుగుతోంది. ఏపీకి ఇన్వెస్ట్‌మెంట్స్ తేవడంలో లోకేశ్ కీరోల్ ప్లే చేస్తున్నట్లుగా ఆయనకు హైప్ క్రియేట్ అవుతోంది.

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇద్దరిలో ఎవరూ కూడా కర్ణాటక మంత్రుల ట్వీట్స్‌పై రియాక్ట్ కావడం లేదు. ప్రియాంక్ ఖర్గే అయినా..డీకే శివకుమార్ వ్యాఖ్యలు చేసినా..లోకేశే వారికి కౌంటర్ ఇస్తున్నారు. ఈ క్రమంలో ఏపీ ఐటీ మినిస్టర్‌గా లోకేశ్ పెట్టుబడులు తెస్తుంటే..కర్ణాటక మంత్రులు అడ్డుకుంటున్నారని..

జనాల్లో చర్చ జరుగుతోంది.గూగుల్ డేటా సెంటర్ అగ్రిమెంట్ నుంచి..ఇటు ఏపీలో విపక్ష వైసీపీ విమర్శల దాక..అటు కర్ణాటక మంత్రుల ట్వీట్స్‌తో లోకేశ్ సెంట్రిక్‌గా డిస్కషన్ నడుస్తోంది.

### యువతి ఆత్మహత్య..!

**ఖమ్మం,తెలంగాణ దిశ :**తన కోరిక తీర్చాలని కొంతకాలంగా వెంటపడటమే కాకుండా.. రెచ్చిపోయి బలవంతం చేయబోవడంతో మనస్తాపం చెందిన ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం పంచాయతీ జగ్యాతండాకు చెందని బోడ సుశీల(28)పై ఆమె ఇంటి ఎదురుగా ఉండే రౌడీ షీటర్ ధరావత్ వినయ్ కొంతకాలంగా కన్నేశాడు. ఆమెను తరచూ వేధింపులకు గురిచేసేవాడు. ఈ క్రమంలో పత్తి తీసేందుకు సుశీల మరో మహిళతో కలిసి సోమవారం నాడు కొణిజర్ల మండలం అమ్మపాలెం వెళ్లింది. అక్కడ సుశీలను గమనించిన రౌడీషీటర్ ధరావత్ వినయ్ ఆమె దగ్గరకు వెళ్లాడు. తన కోరిక తీర్చాలని వేధింపులకు దిగాడు. సుశీల ప్రతిఘటించడంతో ఆమెపై దాడికి పాల్పడి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. దీంతో మనస్తాపం చెందిన సుశీల ఇంటికి వచ్చిన తర్వాత ఉరేసుకుంది. వినయ్ వేధింపుల వల్లే తన భార్య ఆత్మహత్య చేసుకుందని సుశీల భర్త శివకుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉంటే సుశీల మృతిపై ఆమె బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# వీధి జంతువులతో జాగ్రత్త!



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** పెంపుడు జంతువుల పట్ల ప్రేమ ఉండటం సహజమే. కానీ వాటి ద్వారా వచ్చే కొన్ని దుష్పరిణామాలు కూడా తెలుసుకోవటం మంచిది. పశువులు, శునకాలు, గొర్రెలు, మేకలు, గుర్రాలు, కోళ్లు, పక్షుల నుంచి మనుషులకు కొన్ని వ్యాధులు సంక్రమిస్తాయి. పెంపుడు జంతువులను ఎవరి ఇంట్లో వాళ్లు పెంచుకుంటే మిగతా వారికి ఇబ్బందులు ఉండవు. కానీ, కొందరు విచక్షణా రహితంగా వీధుల్లో వదిలేస్తుండటమే ప్రమాదకరంగా పరిణమిస్తోంది. వీధి కుక్కలతో ఇబ్బందులు: ఇళ్లల్లో వదిలేసిన కుక్కలే వీధుల్లో తిరుగుతూ ఆ తర్వాత వాటి సంతతిని వృద్ధి చేసుకుంటు న్నాయి. ఇవి వీధుల్లో తిరుగుతూ ప్రజాజీవనానికితీవ్రఆటంకాన్ని కల్గిస్తున్నా యి. దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ ఇదే సమస్య. పౌర జీవనానికి ఇబ్బంది కల్గిస్తోంది. మిగతా ప్రాంతాల సంగతి అటుంచితే మన రెండు రాష్ట్రాల్లోనూ వీధి కుక్కల బెడద ఎక్కువైపోతోంది. మనదేశంలో 11 సెకన్లకో కుక్కకాటు కేసు నమోదవుతోంది. పసికందులు, వృద్ధులపైనా వీధి కుక్కలు దాడి చేస్తున్నాయి. 2024లో ఒక్క ఏడాదిలోనే దేశంలో 37 లక్షలకు పైగా కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ఏలూరు, కాకినాడ, విశాఖపట్టణం, తిరుపతి ఇలా అన్ని ప్రాంతాల్లో ఊర కుక్కలు గుంపులు గుంపులుగానే సంచరిస్తున్నాయి. పసిపిల్లలను ఎత్తుకెళ్లటం దగ్గర నుంచి పెద్దల రక్త మాంసాలను లాగేసే వరకూ వీటి ఉధృతి పెరిగింది. విదేశాల్లో పద్ధతులు ఆచరణీయం: మనదేశంతో పోలిస్తే చాలా దేశాల్లో వీధి కుక్కలు పెద్దగా కనిపించవు. ఉన్నా వాటికి ర్యాబిస్ వ్యాక్సిన్ వేస్తారు. జనన నియంత్రణ ఇంజక్షన్లు సైతం చేసేస్తారు. వాటికి సంబంధించిన వివరాలు కుక్క మెడలో పొందుపర్చి ట్యాగ్‌లుగా ఉంటాయి. కుక్కల సంతతి నియంత్రణ చర్యలు చేపట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మనదేశంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయి. వీధి కుక్కలతో ర్యాబిస్ ప్రబలితే అది పౌరుల ప్రాణాలకు తీవ్ర ప్రమాదకర మవుతుంది. దీన్ని నివారించడానికి ప్రపంచవ్యాప్తంగా పలు పద్ధతులను పాటిస్తున్నారు. శునక జనన నివారణ శస్త్ర చికిత్సలు (ఎబిసి), ర్యాబిస్ టీకా కార్యక్రమాలు, సిఎన్‌విఆర్ పద్ధతిని కొన్నిచోట్ల అనుసరిస్తున్నారు. కారుణ్య పద్ధతి విధానాన్ని ఒక్క రోజులోనే పూర్తి చేయొచ్చు. శ్రీలంక, థారులాండ్, ఇండోనేషియా, మాల్దీవులు వంటి దేశాల్లో దీన్ని విజయవంతంగా అనుసరిస్తున్నారు. వీధి కుక్కల సమస్య నివారణకు ఇది చక్కటి ప్రత్యామ్నాయమని తమిళనాడు వెటర్నరీ, జంతుశాస్త్రాల విశ్వవిద్యాలయ అధ్యయనం పేర్కొన్న విషయం తెలిసిందే.

హడావుడి తప్ప ఆచరణ శూన్యం: దేశంలో ఏ ప్రాంతంలోనైనా రాత్రి 10 గంటల తర్వాత తమ ఇళ్లకు ప్రజానీకం వెళ్లాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పోవాల్సిందే. గుంపులు గుంపులుగా తిరుగుతూ రాకపోకలు సాగించే వారిని భయోత్పాతానికి గురిచేస్తున్నాయి. రోడ్లపైనే ఉంటూ అక్కడ మలమూత్ర వ్యర్థాలు వదులుతూ కంపు కొట్టేలా చేస్తున్నాయి. అవి తెల్లవార్లూ అరుస్తూ ఉంటే నివాసితులు కంటిపై కునుకు లేకుండా ఇబ్బందులు పడుతున్నారు.

ప్రజలకు రక్షణ చర్యలు ముఖ్యం: సమస్య తీవ్రతను గుర్తించి తెలంగాణా, ఆంధ్ర ప్రభుత్వాలు శునక జనన నివారణ శస్త్రచికిత్సలు, ర్యాబిస్ టీకా కార్యక్రమాల (ఎఆర్‌వి)కు ప్రత్యేకంగా బృందాలు ఏర్పాటు చేయటం ఎంతో మేలు. వీధి కుక్కల వీరంగాలపై ఫిర్యాదు చేయడానికి వీలుగా దేశంలోని అన్ని ప్రాంతాల్లో హెల్ప్‌లైన్ కేంద్రాల ఏర్పాటు చేయాలి. హైదరాబాద్‌లో వీధి కుక్కలకు నూరు శాతం యాంటీ ర్యాబిస్ టీకాలు వేయాలని కార్పొరేషన్ అధికారులు నిర్ణయించటం ఎంతో మంచి ఆలోచన. ఇలాంటి చర్యలు దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ, అన్ని చోట్లా చిత్తశుద్ధితో అమలుచేస్తేనే వీధి కుక్కల భారి నుంచి ప్రజలకు రక్షణ లభిస్తుంది.

ఆలనలేని ఆవులు, ఎద్దులతో ప్రమాదాలు: రోడ్లపై తిరిగే ఆవులు, ఎద్దులతో కూడా చాలా సమస్యలు ఎదురవుతున్నాయి. కొందరు యజమానులు వాటికి దాణా వేయకుండా వీధుల్లోకి వదిలేస్తుం డటంతో అవి స్వైర విహారం చేస్తూ పిల్లలు, పెద్దలు, మహిళలను పొడిచి, గాయపరుస్తున్నాయి. ప్రధాన రోడ్లపై పడుకుంటూ ప్రజల రాకపోకలకు అంతరాయాన్ని కల్గిస్తున్నాయి.

ఇటీవల ఆవు దాడిలో విజయవాడ కృష్ణలంకకు చెందిన విశ్రాంత ఆర్టీసీ కండక్టర్ నరసింహారావు మృతి చెందారు. పశువుల దాడిలో చాలామంది గాయపడిన ఉదంతాలు ఉన్నాయి. కొన్ని నగరాలు పట్టణాల్లో అధికారుల స్పందిస్తున్నా వాటి బందులదొడ్డిలో ఒకటీ, రెండ్రోజులు ఉంచి జరిమానా వేసి పంపించేస్తున్నారు. అయినా సమస్య పరిష్కారానికి నోచుకోవటం లేదు.

## కోస్తా జిల్లాల్లో యాచకం...
# నిషేధం..



**కాకినాడ,తెలంగాణ దిశ :**ఏపీ ప్రభుత్వంమరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రధాన నగరాల్లో యాచకులు లేకుండా చూడాలని చూస్తోంది. ఇప్పటికే విశాఖలో పోలీస్ శాఖ ఆ పని చేస్తోంది. అయితే ఇప్పుడు ప్రధాన నగరాల్లో యాచకులు లేకుండా చేయాలని.. వృత్తిని నిరోధించే ఏపీ యాచక నిరోధక చట్ట సవరణ ముసాయిదా బిల్లుకు ఏపీ క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. త్వరలో జరగనున్న అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో ఈ బిల్లు ఆమోదం పొందనుంది. గవర్నర్ ఆమోదంతో చట్టాన్ని అమలులోకి తెస్తారు. ఈ బిల్లు ప్రకారం రాష్ట్రంలో ప్రధాన నగరాలుగా ఉన్న విశాఖ విజయవాడ, తిరుపతి, కర్నూలు, అమరావతి, గుంటూరు, రాజమండ్రి, విజయనగరంలో యాచక వృత్తిని నిషేధిస్తారు. యాచకులు లేని నగరాలుగా తీర్చిదిద్దనున్నారు. ప్రస్తుతం పేదరిక నిర్మూలనకు ఏపీ ప్రభుత్వం పి4 ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇంకోవైపు పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో పేదరికాన్ని సూచికగా ఉండే యాచకులు లేకుండా చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం.ప్రస్తుతం దేశవ్యాప్తంగా యాచకులు ఉన్నరాష్ట్రాల్లో ఉత్తర ప్రదేశ్‌తొలి స్థానంలో ఉంది. తమిళనాడు రెండు, ఢిల్లీ మూడో స్థానంలో ఉంది. నాలుగో స్థానంలో ఏపీ కొనసాగుతోంది.అయితే ఏపీలో యాచకుల సంఖ్యను తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రధానంగా పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని చూస్తోంది. దానికి యాచకులు అవరోధంగా భావిస్తోంది. అందుకే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి, విద్యా వైద్యం వంటి సౌకర్యాలు కల్పించి.. సాధారణ పౌరులుగా జీవించేలా చేయనుంది. వారికోసం ప్రత్యేక షెల్టర్లను సైతం అందుబాటులోకి తేనుంది.విశాఖలో పోలీస్ శాఖ ద్వారాయాచకు లను షెల్టర్లకు తరలించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. చాలామంది గ్రామాల నుంచి వచ్చి యాచక వృత్తిని ఆశ్రయిస్తున్నారు. అటువంటి వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. సంక్షేమ పథకాలతో పాటు పౌర సేవలు అం దించి వారిని సాధారణ పౌరులుగా మార్చుతున్నారు. విశాఖలో వీధిలోకనిపించే యాచకులను గుర్తిస్తున్నారు. నిరాశ్రయుల కు భోజన వసతి కల్పిస్తున్నారు. వారికోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కరోనా తరువాత నగరాల్లో యాచకుల సంఖ్య పెరిగింది. ముఖ్యంగా ప్రముఖ దేవస్థానాలు ఉన్నచోట వీరు పెరుగుతూ వచ్చారు. తాజాగా ప్రభుత్వం యాచక వృత్తిని నిషేధించాలని భావించింది. ప్రధాన నగరాలతో పాటుప్రముఖ పుణ్యక్షేత్రాలను సైతం ఆ జాబితాలో చేర్చింది. తిరుమల, విజయవాడ కనకదుర్గమ్మ, శ్రీశైలం, సింహాచలం, అన్నవరం, రామతీర్థాలు వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో సైతం ఇకనుంచి యాచకులు కనిపించకుండా పగడ్బందీ చర్యలు చేపట్టనున్నారు.

# ఏపీలో జాలీ ట్రావెలింగ్!


**తిరుపతి,తెలంగాణ దిశ :**ఏపీ ప్రభుత్వం పర్యాటక రంగంపై ఫుల్ ఫోకస్ పెట్టింది. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత మెరుగు పరచాలని భావిస్తోంది. అందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మూడు మినీ ఎయిర్పోర్టులను తీసుకురా వాలని నిర్ణయించింది. హెలికాప్టర్ పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ఈ కీలక నిర్ణయం తీసుకు ంది. ఎంపిక చేసిన ప్రాంతాల నుంచి హెలికాప్టర్ సేవలు అందించ డానికి ఏజెన్సీలను ఆహ్వానిస్తోంది. హైదరాబాద్, విజయవాడ, అరకు ప్రాంతాల మధ్య ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. త్వరలో హెలికాప్టర్ పర్యాటకం నిరం తరం అందుబాటులో ఉండేలా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. నిరంతరం హెలికాప్టర్లు అందుబాటులో ఉంటాయి. పర్యాటక ప్రాం తాలను ఆకాశమార్గంలో చూసే అరుదైన అవకాశం కల్పించను న్నారు.రాష్ట్రంలో హెలిక్యాప్టర్ టూరిజం అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం మూడు ప్రాంతాల నుంచి హెలికాప్టర్లను నడపడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఆసక్తి కలిగిన ప్రైవేట్ ఏజెన్సీ ల నుంచి దరఖాస్తులను స్వీకరించనుంది. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి.. ఎక్కడ హెలిప్యాడ్లను ఏర్పాటు చెయ్యాలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోనుంది. ప్రస్తుతం హెలికాప్టర్ ద్వారా పర్యాటకులకు జాలి రైట్ కొన్ని సందర్భాల్లో మాత్రమే అందుబాటులో ఉంటోంది. ఇకనుంచి అలా కాకుండా నిరంతరాయంగా సేవలందిలా చూడాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా తెలుస్తోంది. ప్రస్తుతం విశాఖపట్నం, మచిలీపట్నం, అరకు ఉత్సవాల్లో ప్రైవేట్ వీటిని నిర్వహించాయి. అక్కడ సక్సెస్ ఫుల్ గా కనిపించడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా చేస్తోంది.ప్రధానంగా పర్యాటక ప్రాంతాలను కలుపుతూ హెలిక్యాప్టర్లను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం చూస్తోంది. విజయవాడ నుంచి శ్రీశైలం, హైదరాబాద్ నుంచి శ్రీశైలం, అరకు నుంచి విశాఖ మధ్య హెలికాప్టర్ సేవలను నడపాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ప్రతిరోజు విజయవాడ, హైదరాబాదు నుంచి భక్తులు శ్రీశైలం వెళ్తుంటారు. వారికోసం రెండు వైపులా హెలిక్యాప్టర్ సేవలు తీసుకొస్తే గిరాకీ ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ రూట్లో హెలికాప్టర్ సేవలు మొదలుపెడితే మంచి స్పందన వస్తుందని భావిస్తున్నారు.మరోవైపు విశాఖ జిల్లాలో మన్య ప్రాంతంలో మినీ ఎయిర్ పోర్టులు ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తోంది ఏపీ ప్రభుత్వం. చిన్న చిన్న విమానాలతో పాటు హెలికాప్టర్లు ల్యాండ్ అయ్యే విధంగా వీటిని నిర్మించాలన్నది ప్రభుత్వ ప్రణాళిక. హెలికాప్టర్ టూరిజం ప్రోత్సహించే దిశగా విశాఖ, అరకు తో పాటు విజయవాడ, శ్రీశైలంలో వీటిని ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేస్తోంది. సాధారణ విమానాశ్రయాల్లో ఉండే సౌకర్యాలు ఇక్కడ ఉండనున్నాయి. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న హెలిక్యాప్టర్ టూరిజం అనుగుణంగానే ఇక్కడ జాలీ ట్రావెలింగ్ కు ప్రభుత్వం యోచన చేస్తోంది.

## మృతుని కుటుంబానికి బియ్యం అందించిన ఆరెల్లి కిరణ్ గౌడ్

**మంథని,తెలంగాణ దిశ :**మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలో పులి ఓదెలు అని వృద్ధుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను యువజన కాంగ్రెస్ నాయకులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సూరయ్యపల్లి మాజీ వార్డు సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్ తనకు తోచినంతలో బియ్యం పంపించగా వారి సోదరుడు ఆరెల్లి వరుణ్ గౌడ్ మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రు విజయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎరుకల సురేష్,హమాలి సంఘం అధ్యక్షుడు సుంకరి దేవేందర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పులి సదానందం, బొల్లి సంతోష్ లు పాల్గొన్నారు.



## ఒడిశా వైద్యుడి ఔదార్యం.. 45 ఏళ్లుగా ఉచిత వైద్యం!



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** ఎనిమిది పదుల వయసులోనూ రోగులకు ఉచిత వైద్యం చేస్తున్నారు. దాదాపు 45 ఏళ్లుగా గిరిజనులకు, వెనుకబడిన ప్రాంతాల వారికి నిస్వార్థంగా సేవలుఅందిస్తున్నారు. ఆయనే ఒడిశాలోని బ్రహ్మపురకు చెందిన వైద్య నిపుణుడు డా.కృష్ణమోహన్. అందరికి అందుబాటులో వైద్యం కోసం జీవితాన్ని ధారపోసిన ఆయన.. తన కృషికి గుర్తింపుగా 2004లోఅప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతుల మీదుగా ఉత్తమ సర్జన్‌గా జాతీయ అవార్డు, 2021లో పద్మశ్రీ అవార్డు అందుకున్నారు. ఒడిశాలోని సుకుందా గ్రామంలో 1939 ఆగస్టు 1న జన్మించిన డా.కృష్ణమోహన్ ప్రయాణం.. కటక్‌లోని ఎస్‌సీబీ వైద్యకళాశాలలో ఎంబీబీఎస్ పట్టాతో మొదలైంది. అనంతరం ఇంగ్లాండ్‌లో ఎంఎస్ పట్టా పొందారు.1972-75 వరకు కామ న్వెల్త్ మెడికల్ ఫెలోగా విధులు నిర్వహిస్తూ.. రాడ్‌క్లిఫ్ ఇన్‌ఫర్మరీ వంటి ప్రతిష్ఠా త్మక ఆస్పత్రుల్లో గుర్తింపు పొందారు. ప్రొఫెసర్ పదవి ఇస్తామన్న హామీ లభించినప్పటికీ.. స్వదేశానికి తిరిగివచ్చారు. బుర్లాలోని విమ్‌సార్ ),కేసీజీ వైద్యకళాశాల, కలకత్తా, పట్నా విశ్వవిద్యాలయాల్లో కీలక పదవులు నిర్వహించారు.

# అరెస్ట్ అయితే ఔట్...

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** నేరారోపణ లు ఎదుర్కొంటూ రిమాండ్‌లో ఉండేవారు.. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో కొనసాగరాదంటూ ప్రభుత్వం కొత్త బిల్లును పార్లమెంట్ ముందుకు తెచ్చింది. పోలీసు కస్టడీలోకి వెళ్లిన 30రోజుల్లో రాజీనామా చేయాలి.. లేకపోతే పదవి దానంతట అదే పోతుందన్నది కొత్త బిల్లు ముఖ్యాంశముఖ్య ఉద్దేశ్యం ఏంటంటే.. తీవ్రమైన అవినీతి, ఇతర నేరారోపణలు ఎదుర్కొంటున్న వారు.. 30 రోజుల కంటే ఎక్కువగా పోలీసు కస్టడీలో ఉంటే ఆ మరుసటి రోజు నుంచి వారి పదవి ఉండదు. ప్రధాని, ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులందరికీ ఈ నిబంధన వర్తింపచేయనున్నారు. 5 ఏళ్ల కంటే ఎక్కువ శిక్ష పడే నేరారోణలు కలిగిన వారందరికీ ఈ నిబంధన వర్తింప చేయాలని కొత్త బిల్లులో ప్రతిపాదించారు.

దీనిపైనే ఇండియా అలయెన్స్ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తోంది.నేరం నిరూపణ అయ్యే వరకూ ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రతివ్యక్తి అనుమానితుడు మాత్రమే.. నేరారోణపులు ఎదుర్కొంటున్న వ్యక్తికి నిస్పాక్షికమైన విచారణ కోరుకునే హక్కు రాజ్యాంగం కల్పించింది. ఆర్టికల్ 21లో ఇది ఓ భాగం. కానీ ఈ కొత్త బిల్లు నేరు నిరూపణ, శిక్ష లేకండానే... కేవలం ఆరోపణల మీద అరెస్ట్ అయినా సరే... పదవి వదులు కోవాలని కొత్త బిల్లులో ప్రతిపాదించారు. ఆర్టికల్ 21 ప్రతివ్యక్తికీ జీవించే హక్కును, వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని కల్పించింది. నేరారోపణలు ఉంటే ఫెయిర్ ట్రయల్ పొందే హక్కు కల్పించింది. అలాగే ఆర్టికల్ 14 చట్టం ముందు ప్రతి ఒక్కరూ సమానులే అని చెబుతోంది. ఇప్పుడు తీసుకొచ్చే రాజ్యాంగ సవరణతో ఈ ప్రాథమిక హక్కులకే భంగం కలుగుతుందని ప్రతిపక్షాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఉన్న వెసులుబాటు.. అనేక సమస్యలకు కారణం అవుతోందని కేంద్రం చెబుతోంది.ఓ ముఖ్యమంత్రి జైలుకు వెళితే.. పరిపాలన అంతా కుంటుపడుతుంది. సీఎం జైలులో ఉంటే కేబినెట్ సమావేశాలు జరగవు. ఫైళ్లు ముందుకెళ్లవు. శాసన వ్యవహారాల్లో పాల్గొనలేరు.ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు మంత్రివర్గం సమిష్టిగా బాధ్యత వహిస్తుందని రాజ్యాంగం చెబుతోంది. కానీ ఇలా నిర్బంధంలో ఉన్న వారు చేసే పనులు రాజ్యాంగ పరంగా నైతికమేనా అన్న ప్రశ్న తలెత్తుతుంది.తీవ్రమైన నేరాలు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొనే వారు అత్యున్నత పదవుల్లో కొనసాగితే.. అవన్నీ సాధారణం అనే భావన పెరిగిపోతుంది. ఇంతటి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు వ్యవస్థలను నడిపిస్తుంటే ప్రజల్లో ఆ సంస్థల పట్ల విశ్వాసం దెబ్బతిం టుంది.ఇప్పుడు ప్రతిపాదించిన బిల్లు చట్టరూపంలోకి వస్తే..నెల రోజులకు మించి కళంకితులు పదవుల్లో ఉండే అవకాశం లేదు.

దీనిని రాష్ట్ర, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులతో పాటు.. ప్రధానిని కూడా దీని పరిధిలోకి తీసుకొచ్చామని కేంద్రం చెబుతోంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 75 ప్రధాని నియామకం, మంత్రిమండలి గురించి చెబుతుంది. మంత్రిమండలిలో అనర్హతపై చర్చించే ఆర్టికల్ 75, క్లాజ్ 5కు ఇప్పుడు సవరణ ప్రతిపాదించారు. దీని ప్రకారం క్లాజ్ 5ం చేరుస్తారు. ప్రతిపాదిత బిల్లులో కేంద్రమంత్రి వర్గంలోని సభ్యుడు నేరారోపణల కారణంగా ఐదు సంవత్సరాలకు పైబడి శిక్ష పడే నేరంలో నెలరోజుల పాటు కస్టడీలో ఉంటే... ప్రధాని సిఫారసుతో అతన్ని 31 వరోజు రాష్ట్రపతి తొలగించాలి.ఇదే పరిణామాలతో ప్రధానమంత్రి ఐదేళ్ల పైబడి శిక్ష పడే నేరారోణపణలు ఎదుర్కొంటూ.. 30 రోజులకు పైబడి కస్టడీలో ఉన్నట్లైతే.. ఆయన స్వయంగా రాజీనామా చేయాలి. లేనిపక్షంలో 31వరోజు నుంచే ప్రధాని పదవి ఉండదు.ఆర్టికల్ 164 లోని ముఖ్యమంత్రి నియామకానికి సంబంధించి 4వ క్లాజ్‌కు అదనంగా 4ం జతపరుస్తారు. దీని ప్రకారం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్ర మంత్రులను ముఖ్యమంత్రి సిఫారసుతో గవర్నర్ 31వ రోజు తొలగిస్తారు. అలాగే ఈ విధమైన ఆరోపణలు ఎదుర్కొనే ముఖ్యమంత్రి నెలరోజులలోపు రాజీనామా చేయకపోతే.. 31వ రోజు నుంచి సీఎంగా పరిగణించరు.ఇదే పద్ధతిలో ఆర్టికల్ 239ంంలో 5వ క్లాజ్ ను సవరించి ఢిల్లీ ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రులకు ఇదే వర్తింపచేస్తారుచూడటానికి నైతిక స్ఫూర్తితో .. పాలనా వ్యవస్థలను సంస్కరించేందుకు తెచ్చిన గొప్ప సంస్కరణగా ఇది కనబడుతున్నా.. దీనిపై పెద్ద రాజకీయం ఉందని ప్రతిపక్షాలు అంటున్నాయి. అం దుకే వాళ్లు ఆ స్థాయిలో దీనిని వ్యతిరేకించారు. ప్రతిపక్షాల గొడవకు పార్లమెంట్‌లోకి మార్షల్స్ రావలసి వచ్చింది. బిల్లును చించి... హోంమంత్రిపైకి కూడా విసిరారు. ఇంత తీవ్రంగా వాళ్లు వ్యతిరేకించ డానికి కారణం కూడా ఉంది.ఇది ప్రతిపక్షాలను అణగదొక్కే ఉద్దేశ్యంతో తెచ్చిన బిల్లు అని ఆ పార్టీలు అంటున్నాయి. అధికార పక్షం ఏదైనా రాష్ట్రంలో అధికారంలోకి రావడం సాధ్యం కాకపోతే.. ఈ చట్టాన్ని అడ్డుపెట్టుకుని సీఎంలను మార్చేస్తారు.అరెస్టు అయిన వారు నేరస్తులు కాదు. నేరం నిరూపితం అయ్యే వరకూ నిందితులు అంతా నిర్దోషులే. 30రోజుల్లో ఆటోమేటిక్‌గా పదవి నుంచి తొలగించడం అంటే నేరం చేయకుండానే శిక్ష విధించడంకేం ద్ర దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీ పేట్రేగిపోతాయి. ఇప్పటికే.. వాటిని రాజకీయాల కోసం వాడుతున్నారన్న విమర్శలున్నాయి. ఈ చట్టం వస్తే.. అది మరో రాజకీయ అస్త్రం అవుతుంది.ప్రభుత్వాలను అస్థిర పరచడం కోసం.. ఈ ఏజన్సీల ద్వారా అరెస్టులు చేసి రిమాం డ్‌కు పంపుతారు. ఈలోగా ప్రభుత్వాలను మార్చేస్తారు

# సోయా రైతులకు కష్టాలు



**నిజామాబాద్,తెలంగాణ దిశ :**ఆరుగాలం కష్టించి పనిచేసే రైతన్నకు అడుగడుగునా కష్టాలు ఎదురవుతున్నాయి. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసాయన సంతోషం వారిని సమస్యలుకి నెట్టింది. ఓవైపు యూరియా కష్టాలు, మరోవైపు వానలతో పంటలు దెబ్బ తినడంతో రైతులు నష్టాలను చవి చూడాల్సి వస్తుంది.సోయా సాగుకు నడుం బిగించిన రైతులకు అధిక దిగుబడులు సాధించి లాభాలను అర్జించాలన్న ఆశ నిరాశగా మిగిలిపోతుంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సోయా పంటలు నేలకొరిగి దర్శనమిస్తున్నాయి. సోయా పంటల పరిస్థితిని చూసి రైతులు లబోదిబోమంటున్నారు. కామారెడ్డి జిల్లాలో పలు ప్రాంతాల్లో సోయా పంట సాగుకు రైతులు అధిక ప్రాధాన్యత ఇస్తారు.జిల్లాలోని గాంధారి, తాడువాయి, లింగంపేట్, మధునూర్, బిచ్కుంద, జుక్కల్, మండలాల్లో నీ గ్రామాల్లో ఎక్కువగా రైతులు సోయా సాగు చేశారు. పంట ఎదుగుతున్న తరుణంలో భారీ వర్షాలు కురియడంతో సోయా పంట తీవ్రంగా దెబ్బతింటుంది. పంట ప్రగతి దశలోనే నిండా ముంచేతడంతో సోయా పరిస్థితి సోగయా లాగా తయారయింది.సోయా సాగు జరుగుతున్న సమయంలో వానాల వల్ల తమ పంట పూర్తిగా నష్టపోయామని, పంటపై పెట్టిన పెట్టుబడి పూర్తిగా నష్టపోయినట్లేనని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్టపరిహారం అందించేందుకు కోరుతున్నారు.కురుస్తున్న వర్షాలకు జిల్లాలో వరి సాగు కూడా ఆశాజనకంగానే మారిందని, వానలతో వరి పంట తడిసి ముద్దవ్వడంతో ధాన్యం పొ ట్టపగిలి పంట సాగుకు నష్టం వాటిల్లి పరిస్థితి ఉంటుందని రైతులు దిగులు దిగాలు చెందుతున్నారు. జిల్లాలో అత్యధికంగా అన్ని మండలాల్లో వరి సాగు అధికంగా జరుగుతోంది. చిన్న సన్నకారు రైతులు నానా తంటాలు పడి పంట సాగుకు అడుగులు వేసినప్పుడు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు ఇబ్బంది పెడుతున్నాయి.నియోజకవర్గం లో వరి సాగు పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని రైతు నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎరువుల కొరత ఇబ్బంది పెట్టినప్పటికీ పంట సాగుకు సన్నద్ధమ వుతుంటే భారీ వర్షాలు రైతులను మరింత బాధపెడుతున్నాయని పేర్కొంటున్నారు. రానున్న రోజుల్లో కూడా వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల వల్ల మరిన్ని వర్షాలు పడతాయని వాతావరణ శాఖ సూచిస్తుండడంతో పంట సాగు పరిస్థితి ఏ విధంగా ఉంటుందన్న ఆలోచన రైతులను కృంగదీస్తోంది.గత రెండు మూడు రోజులుగా కామారెడ్డి జిల్లాను రెడ్ అలర్ట్ ప్రకటించడంతో కురుస్తున్న వర్షాలకు పంట భూములు నీటితో నిండిపోయాయి. మరో రెండు మూడు రోజులు ఇలాగే వర్షాలు కురిస్తే వరి పంట సాగు కూడా ప్రశ్నార్థకంగా మారి ప్రమాదం ఉ ంటుందని వ్యవసాయ అధికారులు సైతం స్పష్టం చేస్తున్నారు.

# పత్తి రైతుకు శరగోపం..



**దిగుమతి సుంకం ఎత్తివేసిన మోదీ ప్రభుత్వం**

**మద్దతు ధరపైనా తప్పని ప్రభావం**

**ఇప్పటికే తక్కువ ధరతో నష్టపోతున్న రైతాంగం**

అశ్వారావుపేట,: పత్తి రైతుకు కేంద్ర ప్రభుత్వం శరగోపం పెట్టింది. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే పత్తి పంటపై ఉన్న సుంకాన్ని ఎత్తివేయడంతో దేశీయ రైతులు ఆందోళన చెందుతున్నారు. దీని ప్రభావం మద్దతు ధరపైనా పడనుంది. ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువకే విక్రయించుకుంటున్న పత్తి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. పెరుగుతున్న పత్తి సాగు విస్తీర్ణానికి అనుగుణంగానే పెట్టుబడి ఖర్చులు పెరిగిపోతుండడంతో అప్పులపాలవుతున్నారు. భద్రాద్రి జిల్లావ్యాప్తంగా 5.92 లక్షల ఎకరాల్లో అన్ని రకాల పంటలు సాగవుతుండగా.. అందులో 2.17 లక్షల ఎకరాల్లో ఒక్క పత్తి పంటనే రైతులు పండిస్తున్నారు.

పత్తి దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం సుంకాన్ని ఎత్తివేసింది. దేశంలో పంట చేతికి అందే కీలక సమయానికి పత్తి దిగుమతిపై ఉన్న 11 శాతం సుంకాన్ని తగ్గించడంతో స్పిన్నింగ్ మిల్లులు విదేశాల నుంచి పంట దిగుమతితోపాటు నిల్వ చేసుకునే అవకాశం కల్పించింది. మొదట సుమారు 40 రోజులపాటు సెప్టెంబర్ 30 వరకు దిగుమతి సుంకం ఎత్తివేసిన కేంద్రం.. తర్వాత డిసెంబర్ 31 వరకు పొడిగించింది. మిల్లర్ల ఒత్తిడి మేరకే కేంద్ర ప్రభుత్వం విదేశాల నుంచి పంట దిగుమతులు చేసుకునేలా సుంకం భారాన్ని తగ్గించిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుత సీజన్‌లో ధరపై కచ్చితంగా తీవ్ర ప్రభావం ఉంటుందని పత్తి రైతులు భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రైతులు, రైతు సంఘం నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్దతు ధర కంటే వ్యాపారులు తక్కువ ధరకే పత్తి పంటను కొనుగోలు చేస్తున్నారు. సీసీఐ కేంద్రాలు ఉన్న ప్రాంతాల్లోనూ నాణ్యత సాకుగా మద్దతు ధరకు అటు, ఇటుగా రైతులు విక్రయించుకుంటున్నారు. పెట్టుబడి తెచ్చుకుని వ్యవసాయం చేసే రైతుల పరిస్థితి మరింత దీనంగా ఉంటోంది. వడ్డీ వ్యాపారి చెప్పిన ధరకే పంటను విక్రయించుకోవాల్సిన దుస్థితి. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ధర మరింత తగ్గిపోతుందేమోననే ఆవేదన రైతుల్లో కనిపిస్తోంది. సెప్టెంబర్ 30 వరకే సుంకం ఎత్తివేత అని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం తర్వాత దానిని డిసెంబర్ 31 వరకు పొడిగించింది. దీంతో రైతు ప్రయోజనాలను విస్మరించిందనే ఆరోపణలు కేంద్ర ప్రభుత్వం ఎదుర్కొంటోంది.

పెరుగుతున్న సాగు..:భద్రాద్రి జిల్లాలో పెరుగుతున్న పత్తి సాగుకు అనుగుణంగానే పెట్టుబడులు కూడా రైతులకు ఆర్థిక భారంగా తయారవుతున్నాయి. ఒక్కో ఎకరం సాగు ఖర్చు సుమారు రూ.35 వేల నుంచి రూ.50 వేల వరకూ అవుతోంది. సొంత భూమి ఉన్న రైతుల ఖర్చు రూ.30 వేలకు పైగానే ఉంటోంది. కౌలు రైతులు రూ.50 వేలకు పైగానే పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది. దిగుబడి సగటున 6 క్వింటాళ్లు ఉంటే.. పొట్టి రకం రూ.46 వేలు, పొడుగు రకం రూ.48 వేల మధ్య ఆదాయం లభిస్తుంది. ఈ లెక్కన రైతుకు నష్టమే తప్ప లాభాలు కనిపించడం లేదు. శ్రమను కూడా నష్టపోవాల్సి వస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు పంట కొనాల్సి ఉన్నా.. రైతు చేతికి పంట అందే సమయానికి ఏదో ఒక సమస్య వెంటాడుతోంది. తేమ శాతాన్ని సాకుగా చూపుతుండడంతో తక్కువ ధరకే రైతులు అమ్ముకోవాల్సి వస్తోంది. దిగుమతి సుంకం ఎత్తివేయడం వల్ల పత్తి రైతులు క్వింటాకు రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు నష్టపోవచ్చని రైతు సంఘం నాయకులు అంచనా వేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ఏటా పత్తి సాగు పెరుగుతోంది. 2023-24 సీజన్‌లో మొత్తం పంటలు 5,47,954 ఎకరాల్లో సాగు అవగా.. ఇందులో పత్తి సాగు 2,02,262 ఎకరాలు ఉంది. అలాగే 2024-25 సీజన్‌లో 5,90,680 మొత్తం సాగు విస్తీర్ణంలో పత్తి సాగు 2,03,560 ఎకరాలు, 2025-26 సీజన్‌లో 5.92 లక్షల ఎకరాలకు పత్తి 2.17 లక్షల ఎకరాల్లో సాగవుతోంది.

# గ్యాప్ తగ్గిందా...పెరిగిందా..?

**కరీంనగర్,తెలంగాణ దిశ :**ఒకప్పుడు రాజకీయాలలో విమర్శలు విధానపరంగా ఉండేవి. కాలం మారుతున్న కొద్దీ విమర్శలు వ్యక్తిగత జీవితాలలోకి ప్రవేశించాయి. ముఖ్యంగా తెలంగాణలో గడిచిన 10 సంవత్సరాలుగా రాజకీయాలు వ్యక్తిగత జీవితాలను టార్గెట్ చేసే విధంగా మారిపోయాయి. వ్యక్తిగత విమర్శలు చేసుకోవడంలో నాయకులు పోటీపడ్డారు.

దానికి తోడు బజారు భాష ఉపయోగించడంతో మరింత చులకన అయిపోయారు. వాస్తవానికి ఇటువంటి పరిణామాలే రాజకీయాలపై మరింత దారుణమైన అభిప్రాయాన్ని ప్రజలకు కలిగేలా చేశాయి.తెలంగాణలో అధికారంలో

ఉన్నప్పుడు బండి సంజయ్ మీద భారత రాష్ట్ర సమితి ఎన్నో కేసులు పెట్టింది. భారత రాష్ట్ర సమితి నాయకులు అడ్డగోలుగా విమర్శలు చేశారు. వ్యక్తిగతంగా కూడా టార్గెట్ చేశారు. అప్పట్లో బండి సంజయ్ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నారు.

ఆ విషయాన్ని కూడా మర్చిపోయి తెలంగాణ పోలీసులు ఆయనను అనేక సందర్భాల్లో అరెస్ట్ చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. బండి సంజయ్ మీద కేసీఆర్ నుంచి మొదలు పెడితే కేటీఆర్ వరకు అడ్డగోలుగా మాట్లాడారు.

కెసిఆర్ అయితే తల ఆరు వక్కలు అవుతుందంటూ హెచ్చరించారు. కేటీఆర్ తంబాకు నములుతాడని బండి సంజయ్ ని ఉద్దేశించి విమర్శించారు. అంతేకాదు సన్నాసిని పార్లమెంట్ సభ్యుడిగా కరీంనగర్ ప్రజలు ఎన్నుకున్నారని దెప్పి పొడిచారు. ఇటీవల కామారెడ్డి, సిరిసిల్ల ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురిసిన నేపథ్యంలో కేటీఆర్, బండి సంజయ్ పరస్పరం ఎదురుపడ్డారు. ఇద్దరు ఒకరికి ఒకరు పరస్పరం నమస్కారం పెట్టుకున్నారు. కుశల ప్రశ్నలు వేసుకున్నారు. దీంతో వీరిద్దరి మధ్య వైరం తగ్గిపోయిందని అనుకుంటే.. కేటీఆర్ బండి సంజయ్ పై పది కోట్లకు పరువు నష్టం దావా వేశారు.

ఫోన్ టాపింగ్ కేసులో తనను అనవసరంగా విమర్శిస్తున్నారని అందులో కేటీఆర్ పేర్కొన్నారు.కేటీఆర్ నుంచి లీగల్ నోటీసులు అందుకున్న తర్వాత బండి సంజయ్ స్పందించారు. తను లవంగాలు తింటే కూడా తంబాకు తింటున్నారు అన్నట్టుగా విమర్శించారని.. అడ్డగోలుగా మాట్లాడారని.. అసలు వ్యక్తిగత జీవితాన్ని కూడా టార్గెట్ చేసి విమర్శించారని.. అలాంటి వాటికి తాను ఎన్ని లీగల్ నోటీసులు పంపించాలని బండి సంజయ్ ప్రశ్నించారు.

ఇటువంటి లీగల్ నోటీసులకు తాను భయపడబోనని.. గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తనమీద ఎన్నో కేసులు పెట్టిందని.. ఆ కేసులకు తాను ఎన్నడూ భయపడలేదని

బండి సంజయ్ పేర్కొన్నారు. అంతేకాదు తాను రాజకీయాల్లోకి స్వతహాగా వచ్చానని.. స్వతహాగానే ఎదిగానని సంజయ్ వెల్లడించారు. కేటీఆర్ మాదిరిగా తండ్రి పేరు చెప్పుకొని తాను రాజకీయాల్లోకి రాలేదని సంజయ్ క్లారిటీ ఇచ్చారు.

# బ్లాక్ మెయిల్ కు కార్పొరేట్ సంస్థలు

హైదరాబాద్,: తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వైద్య, విద్య విషయాల్లో ప్రయివేటు సంస్థలు షాక్ ఇస్తున్నాయి. ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకం కింద నిధులను విడుదల చేయడం లేదని ప్రయివేటు కళాశాలలను బంద్ చేయాలని యాజమాన్యాలు నిర్ణయించాయి. ఈరోజు కొన్ని కళాశాలలను బంద్ చేశాయి. దాదాపు పద్దెనిది వందల కోట్ల రూపాయలకు సంబంధించి టోకెన్లు ఇచ్చినప్పటికీ వాటికి సంబంధించిన నగదు చెల్లింపు జరగలేదని ప్రయివేటు కళాశాలల యాజమాన్యం చెబుతుంది. అవి చెల్లించేంత వరకూ కళాశాలలను బంద్ చేస్తామని ప్రభుత్వానికి ప్రయివేటు కళాశాలల యాజమాన్యం హెచ్చరికలు జారీ చేసింది. దీంతో ప్రభుత్వం వారితో చర్చలు జరిపేం దుకు సిద్ధమయింది.అయితే ప్రభుత్వం వాదన మరొకలా ఉంది. ప్రయివేటు కళాశాలలు సరైన అధ్యాపక సిబ్బంది లేకుండా కేవలం రికార్డుల్లోనే చూపుతూ, విద్యార్థుల సంఖ్య విషయంలో కూడా తప్పుడు సమాచారం ఇస్తున్నారని అనుమానిస్తుంది. గత కేసీఆర్ ప్రభుత్వంలోనే ప్రయివేటు కళాశాలల విషయంలో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు నివేదిక సమర్పించారు. అనేక ఇంజినీరింగ్ కళాశాలలో సరైన వసతులు లేకుండానే విద్యార్థుల నుంచి ఫీజులను వసూలు చేయడానికి, ఫీజు రీఎంబర్స్ మెంట్ కింద దోచుకోవడానికి సిద్ధమ య్యాయని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. నాణ్యమైన విద్య అందించకుండా ఈ పథకాన్ని దుర్వినియోగం చేసుకుంటూ నకిలీ సర్టిఫికెట్లు పెట్టి దోపిడీకి తెరతీశాయంటున్నారు. మొత్తం మీద ప్రయివేటు కళాశాలల యాజమాన్యం ప్రభుత్వానికి అల్టిమేటం ఇవ్వ డంపై ప్రభుత్వం కూడా సీరియస్ అయింది... మరొకవైపు ప్రయివేటు వైద్య శాలలు కూడా ఇదేరకమైన బెదిరింపులకు దిగాయి. బకాయి చెల్లింపులు ఆలస్యం అవుతున్నందుకు నిరసనగా తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల సెప్టెంబర్ అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ సేవలను నిరవధికంగా నిలిపివేయనున్నట్లు ప్రకటించింది. అధికారులతో పలు సార్లు చర్చలు జరిపినా, హామీలు ఇచ్చినా, చెల్లింపుల విడుదలలో ఆలస్యం కొనసాగుతూనే ఉందని స్పష్టం చేసింది. ప్రజలకు, లబ్ధిదారులకు కలిగే అసౌకర్యంపై చింతిస్తూ, తమ పరిస్థితిని అర్థం చేసుకోవాలని కోరింది. అయితే ఆరోగ్య శ్రీ సేవల విషయంలో కూడా దొంగ బిల్లులు చేసుకుని నగదును తమ ఖాతాల్లో వేసుకుంటున్నాయన్న భావన సామాన్య ప్రజల్లో ఉంది. ఆరోగ్య శ్రీపేరుతో దొంగ బిల్లుల సృష్టించడమే కాకుండా, అవసరం లేకపోయినా ఆపరేషన్ లు, ఇన్ పేషెంట్ గా ఉంచడంతో పాటు వారికి నాణ్యమైన వైద్యం అందించకుండానే ప్రభుత్వం నుంచి లక్షల రూపాయల బిల్లులను కాజేసేందుకు ప్రయివేటు కార్పొరేట్ ఆసుపత్రులు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిపై కూడా సమగ్ర విచారణ జరపాలన్నడిమాండ్ ఉంది. ఈ ఏడాది తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ దఫా హెచ్చరిక. దీనికంటే ముందు పది రోజుల పాటు ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేసి, చెల్లింపులు చేస్తామన్న అధికారుల హామీ తరువాత సమ్మెను ఉపసంహరించుకుంది. మొత్తం మీద ప్రయివేటు విద్యాసంస్థలు, కార్పొరేట్ ఆసుపత్రులు ప్రభుత్వంపై బ్లాక్ మెయిల్ కు దిగడం చర్చనీయాంశమైంది.

# కాఫీ కొనుగోలులో దోపిడి!



**కాస్త ధర పెంచి తూకంలో, తరుగు పేరుతో భారీగా మోసం**

**జిసిసి నామమాత్రపు పాత్ర - గిరి రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువు**

**అనకాపల్లి,తెలంగాణ దిశ :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలో కాఫీ పంటకొనుగోలులో ప్రయివేటు వ్యాపారులదే హవా.ప్రభుత్వ ప్రోత్సా హం కరువవడంతో గిరిజన రైతులను దోపిడీ చేస్తున్నారు. గిరిజన సహకార సంస్థ (జిసిసి) ప్రకటించిన ధర కంటే దళారులు కాస్తధర పెంచినా తూకంలోనూ, తరుగు పేరుతోనూ భారీగా మోసానికి పాల్పడుతున్నారు. దీంతో,గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గిరిజన గ్రామాల్లో ఎవరు ఏధరకు కాఫీ కొం టున్నారో చెప్పే మనుష లను స్థానికంగా దళారులు ఏర్పాటు చేసుకున్నారు. ఆ ధరకు కొంత పెంచి కాఫీ గింజలను కొనుగోలు చేస్తున్న వీరు ఎలక్ట్రానిక్ కాటాలో రైతులు పసిగట్టలేని మోసాలకు పాల్పడుతున్నారు. కిలో పార్చుమెంట్ కాఫీకి జిసిసి రూ.400 చెల్లిస్తుండగా, వ్యాపారులు రూ.20,

రూ.30 పెంచి ఇస్తున్నారు. అదే సమయంలో ఎలక్ట్రానిక్ కాటాలో కాఫీ పరిమాణాన్ని బట్టి కనీసం ఐదు కేజీలు తక్కువ చూపేలా రిమోట్ ద్వారా ఆపరేట్ చేస్తున్నారు. ఒక తూకంలో ఐదు కేజీలకు రెండు వేల రూపాయల కుపైగా గిరిజనులు నష్టపోతున్నారు. తరుగు పేరిట మరో విధమైన దోపిడీ కొనసాగుతోంది.

**ఈ ఏడాది ఏం జరుగుతోంది?:**

అంతర్జాతీయ మార్కెట్ డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకొని 2023-24 కంటే 2024-25లో కాఫీ కొనుగోలు ధరను జిసిసి పెంచి చెల్లిస్తోంది. జిసిసి ధర ప్రకటించకముందే దళారులు రంగంలోకి దిగి తక్కువ ధరకు రైతుల నుంచి కాఫీ కొన్నారు. జిసిసి ధర గతం కంటే పెంచడంతో దళారులు కూడా కొంత పెంచి కొనుగోలు చేయడం ప్రారంభించారు. అయితే, పెంచిన ధర కంటే తూకంలో మోసం ద్వారా ఎక్కువ లాభం పొందుతున్నా రు. అల్లూరి జిల్లా పాడేరు డివిజన్‌లోని 11 ఏజెన్సీ మండలాల్లో 2,46,139 మంది రైతులు 2,58,021 ఎకరాల్లో కాఫీ పండిస్తున్నారు. ఏడాదికి 16 వేల మెట్రిక్ టన్నులకుపైగా దిగుబడి వస్తున్నప్పటికీ జిసిసి కొనుగోలు వెయ్యి మెట్రిక్ టన్నులు దాటడం లేదు. పార్చుమెంట్ రకానికి పది శాతం, చెర్రీ రకానికి 10.5 శాతం తేమ మించకూడదని కొర్రీలు పెడుతుండడమూ ప్రయివేటు వైపు రైతులు వెళ్లేందుకు ఆస్కారమిస్తోంది. ఏజెన్సీ కాఫీకి గిరాకీ ఉన్నప్పటికీ..: ప్రకృతి ప్రతికూలతలతో వియత్నాం, బ్రెజిల్‌లో కాఫీ దిగుబడి తగ్గడంతో మన ఏజెన్సీ కాఫీకి మంచి గిరాకీ ఏర్పడింది. అంతర్జాతీయ మార్కెట్ డిమాండ్ ఆధారంగా 2024-25 (ఈ ఏడాది) కిలో అరాబికా పార్చుమెంట్ కాఫీకి రూ.400, అరాబికా చెర్రీ రకపు కాఫీకి రూ.250, రొబస్తా చెర్రీకి రూ.160 చొప్పున జిసిసి ధర నిర్ణయించింది. 2023-24 (గతేడాది)లో కిలో పార్చుమెంట్ కాఫీకి రూ.280, చెర్రీకి రూ.145, రొబస్తాకు రూ.70 చొప్పున చెల్లించింది. గతేడాది 565.90 మెట్రిక్ టన్నుల కాఫీని జిసిసి కొనుగోలు చేసింది.

## అమెరికాకు 62 వేల కోట్ల నష్టం

# ఒడిదుడుకుల్లో ఆర్థికం

న్యూయార్క్ : ఏ ముహూర్తంలో ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాడో తెలియదు గాని.. ఆ దేశానికి ఏది కూడా కలిసి రావడం లేదు. ఆంక్షలు.. సుంకాలు.. ప్రపంచ దేశాలను అనేక విధాలుగా ఇబ్బంది పెడుతున్నాడు ట్రంప్. ఒక రకంగా ప్రత్యక్ష నరకం అంటే ఏమిటో చూపిస్తున్నాడు. వాస్తవానికి ట్రంప్ విధిస్తున్న సుంకాలవల్ల ప్రపంచ దేశాల కంటే అమెరికాకే నష్టం ఎక్కువగా జరుగుతోంది. ఈ విషయాన్ని ట్రంప్ గుర్తించడం లేదు. ఏమాత్రం లెక్కలోకి తీసుకోవడం లేదు.ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు ప్రపంచ దేశాలను ఇబ్బంది పెడుతోంది. అమెరికాలోని విపక్ష పార్టీల నేతలు కూడా ట్రంప్ తీరు పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా అమెరికాలో కీలక బిల్లుల విషయంలో విపక్ష పార్టీ నిరసన వ్యక్తం చేసింది. బిల్లుల విషయంలో అధికార పార్టీ తీసుకొచ్చిన విధానాలకు వ్యతిరేకంగా స్వరం వినిపించింది. దీంతో అమెరికా ప్రభుత్వం ప్రస్తుతం షట్ డౌన్ అనే పరిస్థితిని ఎదుర్కొంటున్నది. గడిచిన 31 రోజులుగా అమెరికా ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. దీనివల్ల అమెరికాలో ఏకంగా 62,000 కోట్ల సంపద ఆవిరి అయిపోయింది.పరిస్థితి ఇలాగే కొనసాగితే 11బిలియన్ డాలర్ల సంపద ఆవిరి అయిపోతుందని కాం గ్రెషనల్ బడ్జెట్ ఆఫీస్ పేర్కొంది. ఈ షట్ డౌన్ చాప కింద నీరు లాగా విస్తరిస్తోందని ఆర్థిక రంగ నిపుణులు పేర్కొంటున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ బలహీనంగా మారిపోవడం వల్లే ఇదంతా జరుగుతోందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. ఇది ఊహించిన దానికంటే అతిపెద్ద సమస్యగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికాలో 1981 నుంచి షట్ డౌన్ అనేది కొనసాగుతూ వస్తోంది. అమెరికా ప్రభుత్వం ఇప్పటివరకు 10 సార్లు మూతపడింది.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

## ప్రాజెక్ట్ ఆఫీస్ రాజశేఖర్



**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని ఓసిపి-1 ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్ అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లోస్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఈ.ఆర్ క్లబ్ నందు ఆర్.జి-3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి క్యారమ్స్, చెస్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను ఓసిపి-1 ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటు వంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాల న్నారు. అంతేకా కుండాకంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన రీజియన్ పేరు నిల బెట్టాలనికోరారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమా నంగా స్వీకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలనాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, సీనియర్ పిఓ పి.రాజేశం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ అసిస్టెంట్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# గ్రామ పరిపాలన అధికారులకు గ్రామాలకు కేటాయింపు


**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** కమాన్ పూర్ మండలంలో గ్రామ పరిపాలన అధికారులకు పూర్తిస్థాయిలో గ్రామాలను తహసిల్దార్ ముస్త్యాల వాసంతి కేటాయించారు. గతంలో నలుగురిని గ్రామాలు కేటాయించగా ప్రస్తుతం ఆరుగురికి పూర్తిస్థాయిలో కేటాయించారు. ఇందులో ఎం. కృష్ణ (రాజాపూర్) డి. రాజేందర్( కమాన్ పూర్ 1, 2,) డి .నాగరాజు( రొంపి కుంట) బి జ్యోతి( నాగారం లింగాల పెంచికలపేట). కే రవీందర్ (జూల పల్లి ములకలపల్లి. ) కె అశోక్ కు (పేరా పల్లి గొల్లపల్లి )గ్రామాలను కేటాయించారు గతంలో కేటాయించిన వాటిని మారుస్తూ ఆయా గ్రామాల గ్రామ పరిపాలన అధికారులు బాధ్యతలు అప్పగించారు.

# పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్ లో జయ కృష్ణ ఘట్టమనేని



సూపర్ స్టార్ కృష్ణ మనవడు జయ కృష్ణ ఘట్టమనేని సినిమాల్లోకి అడుగుపెడుతున్నారు. అతని మొదటి చిత్రం 'శ్రీనివాస మంగాపురం'కు ఆర్‌ఎక్స్ 100, మంగళవారం లాంటి మరపురాని సినిమాలని అందించిన అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని వైజయంతి మూవీస్ అశ్విని దత్ సమర్పిస్తున్నారు. చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం టైటిల్, ప్రీ-లుక్ పోస్టర్ కు మంచి స్పందన వచ్చింది. శనివారం సూపర్ స్టార్ మహేష్ బాబు తన అన్న కొడుకైన జయ కృష్ణ తొలి చిత్రం పవర్ ఫుల్ ఫస్ట్ లుక్‌ను లాంచ్ చేశారు. ఫస్ట్ లుక్‌లో జయ కృష్ణ దుమ్ము ధూళి ఎగసే రగ్గడ్ బ్యాక్ డ్రాప్ లో హై స్పీడ్‌లో బైక్ నడుపుతూ కనిపించారు. ఈ సినిమాను టీమ్ డెబ్యూ ఆఫ్ ది ఇయర్ 2026గా బ్రాండ్ చేస్తోంది. మొత్తంమీద ఫస్ట్ లుక్ ఒక గ్రిప్పింగ్, హై-ఆక్టేన్ యాక్షన్ డ్రామాని చూపించింది. అతని మొదటి చిత్రం 'శ్రీనివాస మంగాపురం'కు ఆర్‌ఎక్స్ 100, మంగళవారం లాంటి మరపురాని సినిమాలని అందించిన అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని వైజయంతి మూవీస్ అశ్విని దత్ సమర్పిస్తున్నారు. ఈ చిత్రంతో బాలీవుడ్ నటి రాషా తడాని టాలీవుడ్ అరంగేట్రం చేస్తున్నారు.


# సినిమాల్లోకి రోజా.. రీఎంట్రీ - ఏకంగా పదేళ్ల తర్వాత...



ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా తెలుగు, తమిళ్ చిత్ర పరిశ్రమలను ఓ ఊపుఊపిన రోజా ఇప్పుడు మళ్లీ సినిమాల్లోకి రీ-ఎంట్రీ ఇవ్వబోతోంది. దాదాపు 125కు పైగా సినిమాలు చేసిన రోజా,రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తర్వాత సినీ కెరీర్‌కి గుడ్‌బై చెప్పింది. తరువాత 'జబర్దస్త్' టీవీ షో ద్వారా ప్రేక్షకులకి దగ్గరగా ఉన్న రోజా, మంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ షోను కూడా వదిలేసింది. దీంతో ఆమె ఇక మళ్లీ సినిమాలు చేయరని అందరూ భావించారు. కానీ, తాజాగా ఆఅంచనాలు తారుమారయ్యాయి. ఏపీ ప్రభుత్వం మారిన నేపథ్యంలో రోజా మళ్లీ సినిమాలు, టీవీ రంగంలో బిజీగా మారుతోంది. ఇప్పటికే పలుటీవీ షోలలో జడ్జిగా, గెస్ట్‌గా హాజరవుతూ రీ-ఎంట్రీఇచ్చినరోజా ఇప్పుడు సినిమా రంగంలోకికూడా తిరిగి అడుగుపెట్టబోతోంది. తాజాగా తమిళ సినీ పరిశ్రమలో అగ్రనిర్మాణ సంస్థ సత్యజ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై డీ.డి. బాలచంద్రన్ దర్శకత్వంలో లెనిన్ పాండ్యన్ సినిమా రూపొందుతోంది. ఈచిత్రంలో రోజా కీలక పాత్రలో నటిస్తోంది. రోజా రీ-ఎంట్రీ సందర్భంగా నటి ఖుష్బూ ప్రత్యేక వీడియోను విడుదల చేశారు.ఆ వీడియోలో రోజా 90లలో చేసిన హిట్ సినిమాల క్లిప్స్‌తో పాటు, కొత్త సినిమాకు సంబంధించిన సన్నివేశాలను చూపించారు.

"90క్వీన్ రోజాతిరిగి వస్తోంది!" అనే ట్యాగ్‌లైన్‌తో విడుదలైన ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీడియోలో రోజా డీ-గ్లామరస్ లుక్‌లో,వయసైపోయిన, బాధతో ఉన్న పెద్దావిడ పాత్రలోకనిపించింది. ఈలుక్ చూసిన అభిమానులు రోజా మరోసారి నటనతో ఆకట్టుకోబోతోందని కామెంట్లు చేస్తున్నారు. ఇప్పుడీ రీ-ఎంట్రీతో రోజాతిరిగి వరుసగా సినిమాలు చేస్తుందా అన్నది చూడాల్సిఉంది. అయితే,అభిమానులు మాత్రం ఆమె తిరిగి వెండితెరపై కనిపించబోతుందనే వార్తతో ఉత్సాహంగా ఉన్నారు. చూస్తుంటే రానున్న రోజులలో తెలుగులో కూడా పలు సినిమాలు చేసే అవకాశం ఉందని కొందరు కామెంట్స్ చేస్తున్నారు.

# టీజర్‌ని కావాలనే టార్గెట్ చేశారు!




'బింబిసార' సినిమాతో సంచలన హిట్ కొట్టిన యువ దర్శకుడు మల్లిడి వశిష్ఠ, ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవితో 'విశ్వంభర' అనే సోషియో-ఫాంటసీ సినిమాను డైరెక్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. కొద్ది రోజుల క్రితం టీజర్ విడుదల కాగా, ఆ సమయంలో కొంత నెగిటివిటీ ఎదురైనా, ఇప్పుడు వశిష్ఠ తన మాటలతోనే కాకుండా, కంటెంట్‌తోనే గట్టి కౌంటర్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో వశిష్ఠ మాట్లాడుతూ.."టీజర్ వచ్చినప్పు డు కొన్ని ట్రోల్స్ వచ్చాయి. కావాలనే నెగిటివ్ ప్రచారం చేశారు. కానీ ట్రైలర్ చూసాక వాళ్లకు నోట మాట రాకపోవచ్చు. సినిమా అయితే అంచనాలకు మించి ఉంటుంది అని స్పష్టం చేశారు. వశిష్ఠ సినిమా కథను కూడా బయటపెట్టాడు . భారతీయ పురాణాల ప్రకారం, పైన ఏడూ, కింద ఏడూ.. మొత్తం 14 లోకాలు ఉంటాయి. అయితే ఈ చిత్రం 15వలోకం అయిన 'విశ్వంభర' చుట్టూ తిరుగుతుంది. ఆ లోకంలో ఉండే నాయిక కోసం హీరో చేసే ప్రయాణమే ప్రధాన కథాంశమని డైరెక్టర్ చెప్పుకొచ్చాడు. చిరంజీవిని ఇప్పటివరకు చూడని లుక్‌లో, మాయాజాలంతో కూడిన ప్రపంచంలో చూపించబోతున్న వశిష్ఠ, ప్రేక్షకులు ఊహించిన దానికన్నా ఎక్కువ మేజిక్ చేస్తానంటున్నాడు. ఈ చిత్రంలో త్రిష, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తుండగా, కీరవాణి సంగీతం అందిస్తున్నారు. విశ్వంభర టీజర్ తర్వాత గ్రాఫిక్స్ విషయంలో వచ్చిన విమర్శలపై నిర్మాతలు సీరియస్ అయ్యారు. అందుకే హాలీవుడ్ టెక్నీషియన్లను రంగంలోకి దించారు. ఈ సినిమాలో 4,676 షాట్స్ ఉంటాయని వశిష్ఠ చెప్పాడు. గ్రాఫిక్స్ కోసం రూ. 75 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు సమాచారం. ఇది ఇండియన్ సినిమా చరిత్ర లోనే భారీ స్థాయిలో వీఎఫ్‌ఎక్స్ వర్క్ కలిగిన ప్రాజెక్ట్ అవుతుందని చెబుతున్నారు. ఇటీవల విడుదలైన 'విశ్వంభర' ఫస్ట్ సింగిల్ అభిమా నులను ఆకట్టుకుంటోంది. కీరవాణి మార్క్ మ్యూజిక్‌కి ప్రేక్షకుల నుంచిమంచి స్పందనవచ్చి ంది. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. గ్రాఫిక్స్ పనులు పూర్తికాగానే విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనున్నారు. మెగాస్టార్ అభిమానులు, సోషియో ఫాంటసీ జానర్ ప్రేమికులు ఈ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు.


# సినిమా..

## టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న మోనాలిసా..




కుంభమేళాలో పూసలు అమ్ముతూ సాధారణ జీవితం గడిపిన ఓ అమ్మాయి ఒక్కసారిగా సోషల్ మీడియాలో స్టార్‌గా మారింది. ఆమె పేరే మోనాలిసా. తేనెపట్టు వంటి కళ్లతో, చక్కని చిరునవ్వుతో, అమాయకమైన హావభావాలతో నెటిజన్ల హృదయాలను గెలుచుకుంది. మహాకుంభ్ మేళాలో పూసలు అమ్ముతుండగా ఆమె వీడియోలు వైరల్ కావడంతో ఒక్కసారిగా దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది. మధ్యప్రదేశ్‌కి చెందిన మోనాలిసా తన కుటుంబంతో కలిసి మహాకుంభ్‌మేళాకు వెళ్లి పూసల దండలు అమ్ముతుండగా కొందరు వ్యక్తులు ఆమెను వీడియో తీయడంతో ఆ వీడియో నెట్టింట వైరల్ అయింది. ఆక్షణం మోనాలిసా జీవితం మారిపోయింది. ఆమెఅందం చూసి నెటిజన్లు ఫిదా అయ్యారు. వైరల్ అయిన కొద్దిరోజులకే బాలీవుడ్ దర్శకుడు సనోజ్ మిశ్రా మోనాలిసాను గుర్తించి తన సినిమాలో హీరోయిన్‌గా అవకాశం ఇచ్చారు."ది డైరీ ఆఫ్ మణిపూర్" చిత్రంలో మోనాలిసా నటించి వెండితెరపై అరంగేట్రం చేసింది. చిన్న పాత్ర అయినా ఆమె నటన ప్రేక్షకులను ఆకట్టుకు ంది. తాజాగా మోనాలిసా తెలుగు సినిమా రంగంలోకి అడుగు పెట్టింది. ఆమె 'లైఫ్'అనే పాన్ ఇండియా చిత్రంలో హీరోయి న్‌గా నటిస్తోంది.'క్రష్', 'ఇట్స్ ఓకే గురు' సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న హీరో చరణ్ సాయి సరసన నటిస్తోంది. 'లైఫ్' సినిమా పూజా కార్యక్రమం ఇటీవల హైదరాబాద్‌లో జరిగింది. ఈకార్యక్రమానికి సంబంధించిన ఫోటో లు,వీడియోలు సోషల్ మీ డియాలో వైరల్‌అవుతున్నాయి. ఈ చిత్రాన్ని శ్రీవెంగమాంబ మూ వీస్‌బ్యానర్‌పై అంజయ్య విరిగినేని, ఉషావిరిగినేని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. కుంభమే ళాలో పూసలు అమ్మిన అమ్మాయి ఇప్పుడు సినీ ఇండస్ట్రీలో స్టార్‌గా మారడం నిజంగా స్ఫూర్తిదాయకం. మోనా లిసా అందం,వినయంతోపాటు ఆమె జీవిత ప్రయాణం ఇప్పుడు యువతకు ఆదర్శంగా మారుతోంది.

# యాక్టింగ్‌లో ఆ ఇద్దరు మాస్టర్స్..!



షరతులచిట్టా విప్పి సందీప్‌రెడ్డి వంగా ఆగ్రహానికి గురై 'స్పిరిట్' అవకాశాన్నిచేజార్చుకున్న బాలీవుడ్ భామ దీపికా పదుకొనే..రీసెంట్‌గా అల్లుఅర్జున్, అట్లీ సినిమాకు సైన్‌చేసింది. దాంతో ఒకచోట పోగొట్టుకున్న అవకాశం మరోచోట దక్కినట్టయ్యింది ఈ అందాలభా మకు.'కల్కి 2898ఏడీ'లో ప్రభాస్..అట్లీ సినిమాతో బన్నీ.. ప్రస్తుతానికి టాలీవుడ్‌కి చెందిన ఇద్దరు అగ్రహీరోలు కవర్ అయిపోయారు. అయితే.. దీపికా తీరు చూస్తుంటే వీరిద్దరితో ఆగేలా లేదు. టాలీవుడ్ అంతా కవర్ చేసేందుకు ప్రణాళికలే రచిస్తున్నట్టుంది ఈ బెంగళూరు భామ.రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో 'నేను టాలీవుడ్‌లో మహేష్, తారక్‌ల అభిమానిని. వారిద్దరూ నటనలో మాస్టర్స్. వారితో కలిసి నటించాలనుంది.' అంటూ పేర్కొన్నది. దీపికా నోటి వెంట మహేష్, తారక్‌ల ప్రస్తావన రావడం ప్రస్తుతం బాలీవుడ్‌లో చర్చనీయాంశమైం ది. గతంలో టాలీవుడ్‌లో మీకెవరు తెలుసు? అనడిగితే 'మహేష్' అని అదోలా నవ్వుతూ.. మిగతా హీరోలెవరూ తెలీనట్టు ప్రవర్తించిన దీపిక.. ఇప్పుడు టాలీవుడ్ హీరోలకు భజన చేయడం చూసి.. 'మార్పు మంచిదే' అంటూ వెటకారంగా కామెంట్లు పెడుతున్నారు నెటిజన్లు.

# రష్మీ ఎందుకు ఇంత కఠిన నిర్ణయం తీసుకుంది?



జబర్దస్త్ హాట్ యాంకర్ రష్మీ గౌతమ్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అందం, అభినయం ఉన్న ఈ భామ.. హీరోయిన్ మెటీరియల్ అయినా కూడా ఛాన్స్ లు మాత్రం దక్కడం లేదు. అయినా కూడా అడపాదడపా హీరోయిన్ గా కనిపిస్తూనే ఉంది. జబర్దస్త్ నుంచి వెండితెరకు వచ్చిన అనసూయ.. ప్రస్తుతం ఎంత బిజీగా మారిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ, రష్మీ మాత్రం జబర్దస్త్ ను వదలకుండా యాంకర్ గా కొనసాగుతూనే సినిమాల్లో కూడా బిజీగా మారింది. ఇక నిత్యం రష్మీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూనే ఉంటుంది. ముఖ్యంగా జంతు ప్రేమికురాలు అయినా రష్మీ.. వాటికి ఏదైనా అయితే మాత్రం అస్సలు తట్టుకోలేదు. వాటిని సంరక్షించాలని కోరుతూ ఉంటుంది.

మూగ జీవాలు అంటే ఆమెకు ప్రాణం. అయితే ఈమధ్యనే రష్మీకి సర్జరీ జరిగిన విషయం తెల్సిందే. దానివలన ఆమె కొన్నిరోజులు వృత్తికి దూరమయ్యినట్లు కూడా తెలిపింది. అయితే తాజాగా రష్మీ మరో కఠిన నిర్ణయాన్ని తీసుకుంది. వృత్తితో పాటు సోషల్ మీడియాకు కూడా ఆమె ఒక నెలరోజులు దూరంగా ఉండనున్నట్లు తెలిపింది. 'హలో అందరికీ నెల రోజుల పాటు అవసరమైన డిజిటల్ డిటాక్స్ తీసుకుంటున్నాను. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా కొన్ని అవరోధాలను ఎదుర్కొంటున్నాను. నేను మీ అందరికీ మాట ఇస్తున్నాను. కచ్చితంగా నేను ధృడంగా తిరిగివస్తాను.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215